# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 19, మార్చి 2024 | 16 పేజీలు







**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ — సా॥ 06 : 32

సహర్ — ఉ॥ 05 : 08

# అధికారం కాదు ప్రజా శ్రేయస్సే లక్ష్యం



- తెలంగాణ అభివృద్ధిపై ఫోకస్
- కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారింది
- మహిళల రక్షణ కోసం ప్రాణాలు అర్పిస్తాం
- పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించండి
- తెలంగాణను దోచుకున్న వారిని వదిలిపెట్టం
- ఢిల్లీ లిక్కర్ స్కాం, కాళేశ్వరం ప్రాజెక్టులో టిఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడ్డారు
- కాంగ్రెస్ టిఆర్ఎస్ ఇద్దరు మిత్రులే
- పసుపుకు రూ.20 వేల ధర తెచ్చిన ఘనత బీజేపీదే
- రూ.6.400 కోట్లతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరించాం
- ఈ ఎన్నికల్లో బిజెపికి 400 సీట్లు ఖాయం
- జగిత్యాల విజయ సంకల్ప సభలో దేశ ప్రధాని నరేంద్రమోడీ


2 లో..


**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిజెపి పార్టీకి అధికారం ముఖ్యం కాదని, ప్రజా శ్రేయస్సే లక్ష్యమని, ప్రజల ఆగ్రహంతోనే గత అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ ఓడిపోయిందని, బిఆర్ఎస్‌కు కాళేశ్వరం ఎటియంలా పనిచేసిందని ప్రధాని నరేంద్ర మోడీ మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గీతా విద్యాలయం గ్రౌండ్లో ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభలో ప్రధాని మోడీ పాల్గొన్నారు.



# జీరో కొందరికేనా..?

**కోనరావుపేట,ప్రభాతవార్త:** గృహజ్యోతి పథకం నిరుపేద ఇండ్లలో వెలుగుల జిలుగులు నింపుతుందనే గంపెడు ఆశతో ఎదురుచూశారు. ఆ గడియలు రానే వచ్చాయనీ సంబురపడే సమయానికే అర్హుల కళ్లలో చీకట్లు నిండుకున్నాయి. అర్హులై ఉండి కూడా కొందరికి మాత్రమే 200 యూనిట్లు విద్యుత్ బిల్లు వర్తించడంతో, మిగితా వారంత కాగితాలు పట్టుకొని కార్యాలయాల చుట్టూ రోజు ప్రదిక్షిణలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం కొందరికే దక్కుతోంది. అన్ని విధాలుగా అర్హులై ఉండి కూడా ఈ పథకం వర్తించకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.




- గృహజ్యోతి పథకం అర్హుల పాట్లు
- దరఖాస్తులు పట్టుకొని కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- ఫిబ్రవరి మాసం నుంచి 200 యూనిట్ల బిల్లు అమలు
- అర్హులైన వారికి పథకం వర్తించకపోవడంతో ఆందోళన
- పెండింగ్ బిల్లులున్నా వారికి పథకం వర్తింపు
- రేషన్ కార్డుకు ఒకే మీటర్ వర్తింపు


2 లో..


# అక్రమ నగదు, మద్యం తరలింపును అడ్డుకోండి

**- ప్రతి వాహనాన్ని తనిఖీ చేయండి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




2లో...


**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ తరలింపును అధికారులు అడ్డుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం లోక్‌సభ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కోరారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, జివి.శ్యాంప్రసాద్ లాల్‌లతో కలిసి జిల్లాలో లోక్ సభ సాధారణ ఎన్నికల నిర్వహణపై విలేకరుల సమావేశం నిర్వహించారు.




2లో...

# అధికారం కాదు ప్రజా శ్రేయస్సే ముఖ్యం





మొదటి పేజి తురువాయి..

ఉదయం 11 గంటలకు హెలిప్యాడ్ దిగి,రోడ్ మార్గం ద్వారా 11 : 16 కు సభ వేదిక చేరుకొని,11 : 32కు ఉపన్యాసం ప్రారంభించి 12: 13 నిమిషాల వరకు పూర్తి చేశారు.41 నిమిషాలు నరేంద్రమోడీ సుదీర్ఘంగా మాట్లాడారు.ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతున్న మధ్య మధ్యలో మోడీ మోడీ భారత్ మాతాకి జై అంటూ జనాలు నినాదాలు చేశారు.అనంతరం నరేంద్రమోడీ మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి క్రమంగా బలపడుతోందని,వికసత్ భారత్ కోసం తెలంగాణ ప్రజలు ఓటు వేయబోతున్నారని,400 దాటాలి బిజెపికిఓటు వేయాలి.తెలంగాణ ప్రజలు అబ్ కి బార్ చార్ సౌ పార్ అని నినాదిస్తున్నారు.తనకు ప్రతి మహిళా ఒక శక్తి స్వరూపంలా కనిపిస్తోంది.చంద్రయాన్ విజయవంతమైన ప్రాంతాన్ని కూడా శివశక్తి అని పేరు పెట్టుకున్నామన్నారు.శక్తిని వినాశనం చేసేవాళ్లకు శక్తికి పూజ చేసే వాళ్లకు మధ్య పోరాటం జరుగుతోందన్నారు.నేను భారత మాతకు పూజారిని,శివాజీ మైదానంలో రాహుల్ గాంధీ,తన పోరాటం శక్తికి వ్యతిరేకంగా అని చెప్పారు.శక్తిని వినాశనం చేస్తానని ఎవరైనా అంటారా..? శక్తిని ఖతం చేస్తానన్న రాహుల్‌గాంధీ ఛాలెంజ్‌ను తాను స్వీకరిస్తున్నానన్నారు.శక్తి ఆశీర్వాదం ఎవరికి ఉందో జూన్ 4న తెలుస్తుందన్నారు.తెలంగాణ ఆంగ్లేయులు,రజాకార్లతో పోరాడిన నేల.ఆంగ్లేయులు రజాకార్లపై తెలంగాణ సమాజం విరోచిత పోరాటం చేసిందన్నారు.బిఆర్ఎస్ తెలంగాణ ప్రజలను దోచుకుంది.ఇప్పుడు కాంగ్రెస్ రాష్ట్రాన్ని తన ఎటియంగా మార్చుకుంది.తెలంగాణ డబ్బు ఇప్పుడు ఢిల్లీ చేరుతోంది.ఒక దోపిడిదారు.మరో దోపిడి దారుపై పోరాడలేరని ప్రజలకు తెలుసు.బిఆర్ఎస్ దోపిడిపై కాంగ్రెస్ మౌనం వహిస్తోందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకరినొకరు కాపాడుకుంటున్నారన్నారు.లోక్‌సభ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్,కాంగ్రెస్ పని అయిపోతుంది.తెలంగాణ కలలను కాంగ్రెస్,బిఆర్ఎస్‌లునాశనం చేశాయి.ముఖ్యంగా ప్రజల భావోద్వేగాలతో బిఆర్ఎస్ చెలగాటం ఆడింది.అధికారంలోకి రాకముందు అనేక మాటలు మాట్లాడిన కాంగ్రెస్ అదికారంలోకివచ్చాక కాళేశ్వరం సహా దేనిపైనా విచారణ చేయడం లేదని అన్నారు.రూ.6400 కోట్లతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరించామని అన్నారు.పసుపు రైతులకు బిఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకోలేదని,క్వింటాళు కు రూ.6 వేల నుంచి రూ.20 వేలకు పెంచామని,ఇక్కడి ప్రభుత్వాలు నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించలేకపోయాయి.మళ్లీ అధికారంలోకి రాగానే వచ్చే పదేళ్ల తెలంగాణ ప్రగతిపై ఫోకస్‌చేస్తామని అన్నారు.తెలంగాణలో రైలు,రోడ్డు మార్గాలను అభివృద్ధి చేస్తామని అన్నారు.మాకు అధికారం కాపాడుకోవడం కన్నా ప్రజల శ్రేయస్సు కోసం నిర్ణయాలు తీసుకోవడమే ముఖ్యమని,తెలంగాణలో బిజెపి అధికారంలో ఉంటే ఈ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందేదన్నారు.కుటుంబ పార్టీలు దేశాన్ని దోచుకునేందుకు రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు.నేషనల్ హెరాల్డ్‌కేసులో కాంగ్రెస్ పేరు బయటకు వచ్చింది అది కుటుంబ పార్టీ.ఇప్పుడు ఆ జాబితాలో కుటుంబ పార్టీ బిఆర్ఎస్ చేరింది.కుటుంబ పార్టీ అయిన బిఆర్ఎస్ కాళేశ్వరంలో అవినీతి చేసింది.ఢిల్లీ లిక్కర్ స్కాం విషయంలోనూ బిఆర్ఎస్‌కు చెందిన నాయకులు అవినీతికి పాల్పడ్డారు.కేవలం ఆ రెండుపార్టీల బిజెపిని,మోడీని విమర్శించడమే పనిగా పెట్టుకున్నాయి.కాంగ్రెస్,బిఆర్ఎస్‌లు ఎంత కవర్ ఫైర్ చేసినా,తెలంగాణనుదోచుకున్న వారిని వదిలిపెట్టబోం కుటుంబ పార్టీలు దేశాన్ని దోచుకునేందుకే రాజకీయం చేస్తున్నారన్నారు.కాళేశ్వరంలో అవినీతి చేసిన బిఆర్ఎస్ లిక్కర్ స్కామ్‌లోనూ కమీషన్లు తీసుకుంది.తెలంగాణ నుండి ఢిల్లీ వరకు వారి అవినీతి కొనసాగిందని అన్నారు.నిజాంబాద్ కరీంనగర్ పెద్దపల్లి లోక్‌సభ అభ్యర్థులు బండి సంజయ్ ధర్మపురి అరవింద్,శ్రీనివాస్‌లను గెలిపించాలని పేర్కొన్నారు.అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల గడ్డ ఉద్యమాలకు మారుపేరని కరీంనగర్ నిజాంబాద్ పెద్దపల్లి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ ప్రజలు అభివృద్ధిని కోరుతున్నారని ప్రపంచానికి దేశ అభివృద్ధి తెలిపిన ప్రధాని నరేంద్రమోడీ అని పేర్కొన్నారు.దేశంలో ఒక పేదవాడు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనేదే ప్రధాని మోడీ అభిమతమని అన్నారు.రాష్ట్రంలో అవినీతి పాలన గత పది సంవత్సరాలు జరిగిందని రాష్ట్రం అప్పుల పాలు కావడమే కాక ప్రజలు టిఆర్ఎస్ పార్టీని తిరస్కరించారన్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో అయోధ్యలో రామ మందిరం నిర్మించామని తెలంగాణ రాష్ట్రంలో అర్వదారులు రైల్వే మార్గాలు నూతనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని పసుపు బోర్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని పసుపు బోర్డు ఏర్పాటు చేసి రైతులకు అన్ని విధాల మేలు చేయడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలో అభివృద్ధి చెందుతుందని విద్యవైద్యంతో పాటు ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలనేదే బిజెపి పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు.సమ్మక్క సారలమ్మ ప్రాంతంలో ట్రైబల్ యూనివర్సిటి ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని తెలంగాణ సమాజం అన్ని రంగాల అభివృద్ధిని కోరుతున్నారని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయంలో నిండుకపోయి టిఆర్ఎస్ పార్టీనాయకులు ఎంతో దోసుకున్నారని తెలంగాణ దోపిడి గురైందని దళితబంధు గొర్రెల పథకం ఇలా ఎన్నో పథకాలు అవినీతిమయమయ్యాయని పేర్కొన్నారు.బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో జగిత్యాల ఉద్యమాల గడ్డ అని జితేందర్‌రెడ్డి రామన్న గోపన్న నెత్తురు చిందించిన నేలలో ప్రతి ఒక్కరు జాతీయ భావంతో ఈ ప్రాంతంలోనే అత్యధికంగా హిందు సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తారన్నారు.నరేంద్రమోడీ పాలనలో దేశాభివృద్ధితో పాటు విచ్చిన్న కారణ శక్తులు భయపడి పారిపోతున్నారని పేర్కొన్నారు.టిఆర్ఎస్,కాంగ్రెస్ రెండు ఒకటేనని వీరి పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందడం సాధ్యం కాదని పేర్కొన్నారు.నిజాంబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత మహానాయకుడు దేశ ప్రధాని నరేంద్రమోడీ అని దేశాన్ని ఆర్థికంగా ఎదుగుదల చేయడంతో పాటు ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని ఆర్థికంగా గౌరవప్రదంగా పెంపొందిస్తున్నారన్నారు.భారతదేశ కొద్ది సంవత్సరాల నుండి ప్రపంచ అగ్రగామిగా కాబోతుందని కోట్లాది మంది ప్రజల కోరిక నెరవేరబోతుందన్నారు.మోడీ పరిపాలనలో పక్కనే ఉన్న పాకిస్తాన్ టెర్రరిస్టులు మనవైపు చూడడానికే భయపడుతున్నారని గతంలో ఎంతో మంది మన సైనికుడు అభినందన్ పాకిస్తాన్ వదిలివేయడంలోనే మన ప్రధాని సత్తా ఏమిటో ప్రపంచ దేశాలకు తెలిసిందన్నారు.పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి పార్టీలో సేవా చేసిన ప్రతి ఒక్కరు ఎంతోస్థాయికి ఎదుగుతారని ప్రతి ఒక్క కార్యకర్త నిస్వార్థంగా పనిచేసినప్పుడే పార్టీలో గౌరవం ఉంటుందని దేశంలో బిజెపి పరిపాలనలో రాష్ట్రాలు అభివృద్ధి చెందడంతో పాటు తెలంగాణలో పార్టీ రోజు రోజుకు ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జాతీయ కార్యదర్శి బండి సంజయ్,రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్,,శాసనసభ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి,ఎమ్మెల్యేలు సూర్యనారాయణ,రాకేష్‌రెడ్డి,జగిత్యాల జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ,ప్రదీప్ కుమార్,పిట్టల రవీంధర్‌రెడ్డి,బోడిగె శోభ,రవీంధర్‌రెడ్డి,జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ భోగ శ్రావణిప్రవీణ్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రాన్ని దర్శించుకున్న ఐజి రంగనాథ్ దంపతులు




**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రాన్ని ఐజి రంగనాథ్ దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ఐజి రంగనాథ్ ఆలయంలోకి రాగానే అర్చకులు స్వస్తి స్వాగతం పలికారు. ఆలయంలో ప్రధాన మొక్కు బడి అయిన కోడె మొక్కులను ఐజి రంగనాథ్ చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఆశీర్వచన మండపంలో ఆర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేష్, డీఎస్పీ నాగేంద్ర చారి, టౌన్ సిఐ కరుణాకర్, రూరల్ శ్రీనివాస్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, పవన్ తదితరులున్నారు.

## అక్రమ నగదు, మద్యం తరలింపును అడ్డుకోండి

మొదటి పేజి తురువాయి..

సోమవాం కరీంనగర్ జిల్లా సరిహద్దు చొప్పదండి మండలం ఆర్నకొండలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీకి సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చెక్ పోస్ట్‌లో వసతుల కల్పన ఎలా ఉందని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘాను పటిష్టం చేయాలన్నారు. వాహనాల నెంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ తరలింపును అడ్డుకొని తీరాలని పేర్కొన్నారు. అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికకి తీసుకురావాలని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీని స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. తహసిల్దార్, ఎస్ఐని పలు విరవాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, తహసిల్దార్ నరేందర్, ఎస్ఐ ఉపేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు
# ప్రతి ఒక్కరూ సహకరించాలి

మొదటి పేజి తురువాయి..

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ లోక్ సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4న కంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఓటరు జాబితా సవరణ తుది ఓటరు జాబితా ప్రకారం 7లక్షల 15వేల 735 మంది ఓటర్లున్నారని, మన పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో 1850 పోలింగ్ కేంద్రాలలో మొత్తం 15లక్షల 92వేల 996 మంది ఓటర్లు, 1395 మంది సర్వీస్ ఓటర్లు, 102 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు సరి చేసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర 840 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్‌కు రెండు కిలోమీటర్ల రేడియస్‌లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర 2291 బ్యాలెట్, 1243 కంట్రోల్ యూనిట్లు, 1264 వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమిషన్ లోక్ సభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిసు ందని అన్నారు. రాత్రి 10గంటల నుంచి ఉదయం 6గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలు లేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలల్లో, పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల పరిధిలో నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో 20 సర్వేలెన్స్ బృందాలను, 21 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, 14 వీడియో సర్వేలెన్స్ బృందాలను, 8 వీడియో వ్యూయింగ్ బృందాలు, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50వేలకు మించి నగదుతో ప్రయాణించవద్దని, ప్రతి రోజూ తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పిస్తే గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు.

## జీరో కొందరికేనా..?

మొదటి పేజి తురువాయి..

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీలు ఇచ్చింది. కాగా కాంగ్రెస్ పార్టీ పాలన పగ్గాలు చేపట్టగానే ఆరు గ్యారంటీల అమలుకు చర్యలు చేపట్టింది. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం సూచించడంతో అందరూ గృహజ్యోతికి దరఖాస్తు చేసుకున్నారు. ఫిబ్రవరి మాసం మొదటి వారంలోనే 200 యూనిట్లు కలిగిన వారికి జీరో విద్యుత్ బిల్లు రావడం, మిగితా వారు అర్హులైనా కూడా వారికి జీరో బిల్లు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం మాత్రం గృహజ్యోతికి పథకం నిత్యం ఎంపీడీవో కార్యాలయంలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవచ్చానే వెసులుబాటు కల్పించింది. జిల్లా వ్యాప్తంగా ఇదే తంతు సాగుతున్నప్పటికి, కోనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉండగా, వేలలో విద్యుత్ మీటర్లు ఉన్నాయి. గృహజ్యోతి పథకం మాత్రం కేవలం 40 శాతం వినియోగదారులు మాత్రమే అర్హులుగా గుర్తించపడగా, మరో 60 శాతం వినియోగదారులు జీరో విద్యుత్ బిల్లు కోసం ఎదురుచూస్తున్నారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డులతో పాటు అవసరమైనా ధ్రువ పత్రాలు సమర్పించినప్పటికి, యధావిధిగా బిల్లులు వచ్చాయని దరఖాస్తు దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని గ్రామాల్లో సెస్ అధికారులు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో డాటా ఎంట్రీ నమోదు చేయగా, మరి కొన్ని గ్రామాల్లో సిబ్బందితో నమోదు చేయించడంతో తప్పులు దొర్లి, అర్హులైనా వారికి అనర్హులుగా నమోదు అయ్యారు. దీంతో తిరిగి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవడానికి ఎంపీడీవో కార్యాలయానికి ఉదయం పూట క్యూ కట్టారు.ప్రజాపాలనలో సమర్పించిన రేషన్‌కార్డులో ఉన్న కుటుంబ సభ్యుల్లో ఒకరికి మాత్రమే గృహజ్యోతి పథకం వర్తించడంతో మిగితా కుటుంబ సభ్యులకు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగా పెళ్లి చేసుకున్నావారికి, గతంలో ఉమ్మడి కుటుంబంలో ఉన్న వారికి కొత్త రేషన్‌కార్డులు మంజూరు కాకపోవడంతో గృహజ్యోతి వర్తించకుండా పోతోంది. అదేవిధంగా సెస్ అధికారులు ఇంటింటికి తిరిగి మీటర్ నెంబర్, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు నెంబర్లు నమోదు చేసేందుకు వెళ్లగా, అందుబాటులో లేని వారు కూడా జీరో బిల్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంత కాలంగా పెండింగ్ బిల్లులు ఉన్నవారికి జీరో బిల్లు రాగా, సక్రమంగా బిల్లులు చెల్లించిన వారికి మాత్రం రావడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు గృహజ్యోతి పథకం అర్హులైనా వారందరికి వర్తింప జేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మ్యాడంపల్లి శివారులో వివాహిత హత్య





**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామ శివారులో సోమవారం ఓ వివాహిత హత్యకు గురైంది. పోలీసులు, స్థానికుల ద్వారా తెలిపిన వివరాల మేరకు.... గొల్లపల్లి మండలం అగ్గిమల్లకు చెందిన కొల్లూరి నరేష్(25), సిద్ధిపేటకు చెందిన కరిపే అంజలి(22) లకు గత ఆరు నెలల క్రితమే విడాకులు పొందారు. అంజలికి మరొక వ్యక్తితో వివాహం కాగా తరుచూ వీరిద్దరూ జగిత్యాలలో కలుసుకునేవారని తెలిసింది. ఈ క్రమంలో సోమవారం అంజలి తనను నరేష్ ఇంటికి తీసుకెళ్ళమని ఇరువురి మధ్య వాదన జరిగినట్లు తెలుస్తోంది. దీంతో ఇంటికి తీసుకెళ్తున్నట్లు నటించి అంజలితో గొడవపడి గొల్లపల్లి నుండి వెళ్ళే దారిలోని మ్యాడంపల్లి సమీపంలో అంజలిని గొంతు నులిమి హత్యకు పాల్పడి మృతదేహాన్ని సమీపంలోని చెట్ల పొదల్లో వేసినట్లు, అనంతరం నిందితుడు పోలీసులకు లొంగిపోయినట్లు తెలిసింది. సమాచారాన్ని అందుకున్న మల్యాల సిఐ నీలం రవి ఆధ్వర్యంలో ఎస్ఐ రహీం సంఘటన స్థలానికి వెళ్ళి మృతదేహాన్ని జగిత్యాల ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

## అతిథి మహిళా అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని అల్లమయ్యగ్గుట్ట ప్రాంతంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా గురుకుల అగ్రికల్చర్ కళాశాల అతిథి అధ్యాపకుల ఏంటోమాలాజీ, ప్లాంట్ బ్రిడింగ్ బోధించుటకు ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 22 తేది వరకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీలత తెలిపారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి కళ్యాణం



**కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:**

మండలంలోని మాదాపూర్ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యారాజేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చేపూరి కృష్ణారెడ్డి,పీఎసీఎస్ చైర్మెన్ గడ్డం అదిరెడ్డి,భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మడేలయ్యా 15వ వార్షికోత్సవం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని అయిలాపూర్ గ్రామంలో మడేలయ్యా స్వామి 15వ వార్షికోత్స వంలో పాల్గొని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోడ గంగాధర్,మాజీ సర్పంచ్ పిడుగు రాధసంధయ్య,రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రధానీ మోడీకి వీడుకోలు పలికిన పట్టణ అద్యక్షులు బొడ్ల రమేష్



**మెటుపల్లి అర్బన్, మార్చి 18, ప్రభాతవార్త:-**

జగిత్యాలలో జరిగిన విజయ సంకల్ప సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన దేశ ప్రదాని నరేంద్ర మోడీ హెలిప్యాడ్ వద్ద వీడుకోలు పలకడం జరిగింది. మెటుపల్లి పట్టణ అద్యక్షులు బొడ్ల రమేష్. పాల్గొన్నారు.

## అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలి

**-- ఐసిడిపి అరవింద**

**శంకరపట్నం, ప్రభాత వార్త:**



అర్హులైన ప్రతి ఒక్కరు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందుతూ ఆర్థికంగా ఎదగాలని ఐసిడిపి అరవింద తెలిపారు. సోమవారం శంకరపట్నం మండలంలోని ఎరడపల్లి గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ పక్వాడ కార్యక్రమ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసిడిపి అరవింద ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... చిన్నారులు, మహిళలకు సంపూర్ణ్యాన్ని అందించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని పేర్కొన్నారు. మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళలకు, చిన్నారులకు రక్తహీనత ఇతర బలహీనతలు లేకుండా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అంగన్వాడీ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చంటి పిల్లలకు అన్నప్రసన, చిన్నారులకు అక్షరాభ్యాసం, పౌష్టికాహారం పై అవగాహన కల్పించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ స్రవంతి, అంగన్వాడీ టీచర్లు శోభా, స్వరూప, సుభద్ర, ఏఎన్ఎంలు, గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లల తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు అవగాహన సదస్సు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్కార్యాలయంలో సైబర్ నేరాలపై, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ జె.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరిగిపోవడంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 టోల్ ఫ్రీ నెంబర్ లేదా, సైబర్ క్రైమ్ వెబ్సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం శంకర్, కానిస్టేబుల్స్ కుమార్, డి.శ్రీనివాస్, నిమ్మతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**చందుర్తి, ప్రభాతవార్త.**



సోమవారం నుంచి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు చందుర్తి మండల పదవ తరగతి పరీక్షల కేంద్రం చీఫ్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు తెలిపారు. చందుర్తి మండలంలో 10 జిల్లా పరిషత్ పాఠశాలలు, ఒకటి కస్తూర్బా పాఠశాలను కలిపి మొత్తం 249 మంది విద్యార్థులకు గాను మొత్తం మంది విద్యార్థులు పరీక్షలు రాసినటుల ఆయన తెలిపారు.

## యూపీఎస్సీలో ఉచిత వైద్య శిబిరం



**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**

పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రాంతంలోని యూపీఎస్సీ, ఏరియా ఆస ృత్రిలో సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ అనీల్కుమార్ మాట్లాడుతూ హైచ్ఐవీ వ్యాధితో పాటూ సెకు ృవల్ ట్రాన్స్మిషన్, డిసీజెస్సలపై వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, గర్భిణీలకు, టీబీ వ్యాధిగ్రస్తులకు, హెచ్ఐవీ, సుఖవ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించామన్నారు. భావితరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరికీ హెచ్ఐవీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ శిబిరంలో సుమారు 50మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ మల్లికార్జున్, ఎస్ఎస్కె మేనేజర్ సంతోష్, ల్యాబ్ టెక్నీషియన్లు సాజిద్అలీ, శ్రావణి, ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, గర్భిణీలు, టీబీ వ్యాధిగ్రస్తులు , ప్రజలు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ సభకు బైక్ ర్యాలీ



**కోరుట్ల, ప్రభాతవార్త**

జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయం గ్రౌండ్లో జరిగిన బీజేపీ ఎన్నికల విజయ సంకల్ప నరేంద్రమోదీ సభకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్కుమార్ ఆధ్వర్యంలో కోరుట్ల నుండి జగిత్యాల వరకు వందలాది బైక్లపై కార్యకర్తలతో తరలివెళ్లారు.

## మండలంలో ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**చిగురుమామిడిలో 222, ఇందుర్తిలో 55మంది హాజరు**



**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలోని పదిహేడు గ్రామాలకు సంబంధించి ప్రభుత్వ, ప్రభుత్వామోదిత పాఠశాలలో పదవ తరగతి చదువుచున్న విద్యార్థులకు సోమవారం రోజున వార్షిక పరీక్షలు ప్రారంభమైనట్లు విద్యాశాఖ తెలిపింది. ఇందులో భాగంగా మండల వ్యాప్తంగా రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయగా చిగురుమామిడి పరీక్ష కేంద్రంలో 222 మంది విద్యార్థులు ఉండగా తొలిరోజు గైర్హాజర్ ఎవ్వరు కాలేదని, ఇందుర్తి కేంద్రంలో 55మంది విద్యార్థులకు గాను అందరు హాజరు అయ్యారని తొలి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిదని విద్యాధికారి శ్రీనివాస్రెడ్డి తెలిపారు. వీరు మాట్లాడుతూ సకాలంలో విద్యార్థులకు కేంద్రానికి చేరుకోవాలని, పరీక్ష కేంద్రంలోని నిబంధనలు కచ్చితంగా పాటించాలని విద్యార్థులకు సూచించారు.

కోరుట్ల వార్త
రాయకల్, మేడిపల్లి, కథలాపూర్

# జువ్వాడి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

మల్లాపూర్, మార్చి 18, ప్రభాతవార్త:- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. మండల కేంద్రమైన మల్లాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని మొగిలిపేట సంఘం శ్రీరాంపూర్ కుస్తాపూర్ రత్నాపూర్ తదితర గ్రామాల నుండి సుమారు 150 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 6 గ్యారంటీలను అమలుచేయనున్నట్లు మేనిఫెస్టో ప్రకటించామని అందులో భాగంగా ఐదు గ్యారంటీలను 100 రోజుల్లోపే అమలు చేశామని త్వరలోనే మిగతా గ్యారంటీలను కూడా సంపూర్ణంగా అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన విధానానికి ఆకర్షితులై ఈ రోజు పెద్ద ఎత్తున వివిధ పార్టీల నుంచి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వారందరినీ సాధరంగ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు జువ్వాడి నర్సింగరావు తెలిపారు. మన కోరుట్ల సెగ్మెంట్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ తీసుకొచ్చిన పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కోరుట్ల నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించేస్తామని హామీ ఇచ్చారని జువ్వాడి నరసింగరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే రైతులకు మేలు చేకూర్చడం ప్రారంభమైందని అందులో భాగంగానే పసుపు ధర పెరిగిందని



రానున్న రోజుల్లో ప్రతి పంటకు మద్దతు ధరలు పెరుగుతయాని రైతుల కళ్లల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎంపీటీసీలు మరి పెళ్లి సత్తమ్మ, మల్లయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గున్నాల శ్రీనివాస్, మామాడి మంజుల లక్ష్మారెడ్డి మరియు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు



కోరుట్ల, ప్రభాతవార్త

బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని 6సెంటర్లు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ హైస్కూల్, కేరళ హైస్కూల్, గౌతమ్ మోడల్ స్కూల్, గౌతమ్ హైస్కూల్లో మొత్తం 1400మందికి గానూ 1400మంది హాజరు కాగా, మండలంలో మాదాపూర్, అయిలాపూర్ గ్రామాల్లోని రెండు సెంటర్లలో 218మందికి గానూ 218విద్యార్థులు హాజరయ్యారు. ప్రైవేట్‌గా పరీక్షలు రాస్తున్న 10మంది విద్యార్థులకు గానూ ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఎంఈఓ గంగుల నరేశం తెలిపారు. సెంటర్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు, విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా హెల్త్ డిపార్ట్‌మెంట్, పారిశుద్ధ్యం దృష్ట్యా మున్సిపల్ శాఖ సిబ్బంది పనిచేశారు.

**రాయికల్‌లో...**

రాయికల్ : మండల కేంద్రంలో పదవ తరగతి ప రీక్షలు ప్రారంభం కాగా మండల కేంద్రంలోని రెండు సెంటర్లు, భూపతిపూర్‌లో ఒక, అల్లీపూర్‌లో ఒక సెంటర్ ఏర్పాటు చేశారు. స్థానిక జడ్పీహెచ్ ఎస్ బాయ్స్‌లో 150మంది విద్యార్థులకు 150మంది, ప్రగతి హైస్కూల్‌లోని 249మంది విద్యార్థులకు 248మంది, భూపతిపూర్‌లోని జడ్పీహెచ్ఎస్‌లో 135మందికి 135మంది, జడ్పీహెస్ఎస్ అల్లీపూర్‌లో 216మందికి 216మంది విద్యార్థులు హాజరయ్యారు. రాయికల్ మండలంలో మొత్తం 750మంది విద్యార్థుల 749విద్యార్థులు హాజరు కాగా ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారి తెలిపారు.

## నిధుల మంజూరీ పట్ల హర్షం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని అయిలాపూర్‌రోడ్‌లో గల తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం కాంప్లెక్స్ నిర్మాణానికై నిధుల మంజూరీ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తితిదే కళ్యాణ మండలం అప్పటి దేవాదాయ శాఖ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు హయంలో నిర్మించిన ఈ కళ్యాణ మండపానికి నిధులు మంజూరీ చేయించిన కోరుట్ల ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, నాయకులు కృష్ణారావులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. బీద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ కాంప్లెక్స్‌లో కళ్యాణాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 9వ వార్డు ఇంచార్జీ ఎర్ర రమేష్, నాయకులు పోగుల భూమయ్య, రమేష్, నాగరాజు, రాజేశం, ఫైసల్, గంగాధర్, సురేష్, నాగరాజు, శ్రీనివాస్, సాయికృష్ణ, శంకర్, రవికుమార్, కాశీరాం, రమేష్, కాంగ్రెస్ పార్టీ పాల్గొన్నారు.



## కేరళ హైస్కూల్‌లో స్వీప్ కార్యక్రమం



కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో స్వీప్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. లోకసభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు, విద్యార్థులకు ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ.బారీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓటరు సంకల్ప పత్రం విద్యార్థులచే పూరించబడి, తల్లిదం డ్రులకే ప్రమాణ పత్రం తీసుకోబడింది. దీనిలో భాగంగా మాడల్ ఎన్నికలు నిర్వహించగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఓటు వేయగా, ఓట్ల లెక్కింపు చేసి అత్యధిక ఓట్లు సాధించిన అభ్యర్థికి గెలుపొందినట్లుగా ధృవీకరణ పత్రం అందజేశారు. విద్యార్థులకు ఓటు హక్కు పట్ల అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రులు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకొని ఎక్కువ ఓ టు శాతం పెంచేందుకు ఈ కార్యక్రమని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపామన్నారు. అనంతరం క్విజ్, ఉపన్యాస పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెలీనా వర్గీస్, చైర్మన్ హాది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువకుల రక్తదానం



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని శివసాయి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలికి అత్యవసరంగా ఓ-పాజిటివ్ రక్తం అవసరమైంది. ఈ విషయం కోరుట్ల సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజుకు తెలియగా పట్టణానికి చెందిన గెల్లె శ్రీనివాస్, షేర్ అనీల్‌లు రక్తదానం చేసి ఆదుకున్నారు. అలాగే స్థానిక న్యూలైఫ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాచర్ల మమతకి అత్యవసరంగా బి-పాజిటివ్ రక్తం అవసరమని తెలుపగా మహమ్మద్ సోహైల్, నడిమట్ల జగదీష్‌లు రక్తదానం చేసి ఆదుకున్నారు. రక్తదానం చేసి యువకులను రోగి బంధువులతో పాటూ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, సేవాదళ్ అధ్యక్షుడు నాగరాజు అభినందించారు.

## మత్స్యపారిశ్రామిక చైర్మన్‌కు సన్మానం



మెటుపల్లి అర్బన్, మార్చి 18, ప్రభాతవార్త:- ఇటీవల నియమకమైన తెలంగాణ రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సమాఖ్య చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను జగిత్యాల డి.ఎఫ్.సి.ఎస్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్ హైదరాబాద్‌లో కలిసి సోమవారం శాలువతో సన్మానించారు. హైదరాబాద్‌కి చెందిన శ్రీ మెట్టు సాయి కుమార్ నామినేట్ అయ్యానందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలుపుతూ...మెట్టు సాయి కుమార్‌ను పల్లికొండ ప్రవీణ్, గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంఘము వ్యవస్థాపకులు శ్రీ సముద్రాల తిరుపతి, జగిత్యాల జిల్లా యువజన సంఘము అధ్యక్షులు పల్లికొండ రవి వర్మ, రాష్ట్ర నాయకులు, టిఆర్‌జిఎస్ అధ్యక్షులు మెట్టు ధనరాజు కలిసి సన్మానించడం జరిగింది.

## కళలకు నిలయం కోరుట్ల : సినీగేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ

### ముగిసిన భారతీ సాహిత్య సమితి స్వర్ణోత్సవాలు



కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల ప్రాంతం కవులకు, కళాకారులకు నిలయమని సినీగేయ రచయిత, జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్‌తేజ అన్నారు. భారతీ సాహిత్య సమితి స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని సినారే కళాభవన్‌లో 3రోజులుగా నిర్వహిస్తున్న ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా అశోక్‌తేజ మాట్లాడుతూ కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాల్లో డాక్టర్ అందె వెంకటరాజం, శ్రీగాదె శంకర్‌కవి, మురళీమోహనాచార్య వంటి కవి పండితులతో పాటూ ఎంతో మంది కళాకారులు తనదైన శైలిలో ప్రతిభ కనబర్చారన్నారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించే సంస్కృతి పిల్లలకు చిన్ననాటి నుండే అలవాటు చేయాలని, తాను ఎంత ఎత్తుకు ఎదిగినా సాహిత్యంలో తనకు కోరుట్ల తల్లిలాంటిదని, తనకు మార్గదర్శనం చేసిన ఈ గురువులను ఎన్నటికీ మరిచిపోలేనన్నారు. 30సంవత్సరాల సినీ జీవితంలో 19వందల సినిమాలకు 4వేలకు పైగా పాటలు రాశానన్నారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ సమాజంలో కవులు, కళాకారుల సాహిత్యం మంచి ప్రభావం చూపుతుందని, తెలంగాణ ఉద్యమంలో సాహిత్యం పాత్ర గొప్పదన్నారు. అనంతరం సాహిత్య సమితి వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ అందె వెంకటరాజం రచించిన "నింబగిరి నరసింహ శతకం" అనే పుస్తకాన్ని అశోక్‌తేజ, నర్సింగరావులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్ష, కార్యదర్శులు కంజర్ల రామాచార్య, బట్టు హరికృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు ఆడెపు కమలమధు, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, నిర్వాహకులు అందె రాజేంద్ర, రాజోజు భూమేశ్వర్, బ్రహ్మన్నగారి శంకర్‌శర్మ, అందె శివప్రసాద్, ఆడెపు శేఖర్, కల్వకోట చంద్రప్రకాశ్, రాస భూమయ్య, తత్వాది మాధవిరాజేంద్రప్రసాద్, గోనె శ్రీహరి, వనపర్తి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు ప్రారంభం



రుద్రంగి, మార్చి 18, ప్రభాతవార్త:- రుద్రంగి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు పరీక్ష సమయానికి ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. 184 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా 184 మంది విద్యార్థులు హాజరైయ్యారని మండల విద్యాధికారి తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని అధికారులు తెలిపారు.

# ప్రభుత్వం వెంటనే ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

**నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఎఎన్ఎంలు**

**3 నెలల జీతాలు,7 నెలల పిఆర్సీ బకాయిల విడుదల**

**రెగ్యులరైజ్ చేయాలని నిరసన**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రభుత్వం వెంటనే రెండవ ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని వైద్య,ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు మూడు నెలల నుండి జీతాలు,7 నెలల పిఆర్సీ బకాయిలు విడుదల చేయాలని,ఎలాంటి వ్రాత పరీక్ష లేకుండానే వైద్య,ఆర్యోగ శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 17 వేల మంది ఉద్యోగులు 3 నెలలుగా జీతాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని సెకండ్ ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పడాల వ ు వ ు త ́ తెలిపారు.ఎన్హెచ్ఎం.సెకెండ్ ఎఎన్ఎంలు ,ల్యాబ్ టెక్నీషియన్లు,అన్ని క్యాడర్ల ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో అన్ని పిహెచ్సిల్లో,గ్రామాల్లో నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వర్తించామని మమత వివరించారు.విధుల్లో భాగంగా కొందరూ ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాల వద్ద డ్యూటీలు చేశామన్నారు.ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ గత మూడు నెలలుగా 17 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగుల్లో ల్యాబ్



టెక్నీషియన్లు,ఎఎన్ఎంలతో సహా చాలా రకాల క్యాడర్స్ ఉన్నాయని ఇప్పటికైనా మాకు మూడు నెలల జీతాలతో పాటు మాకు రావాల్సిన 7 నెలల పిఆర్సీ బకాయిలు ఇప్పించి మా ఎన్హెచ్ఎం కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ మూడు డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని మమత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.జీతాల కోసం మూడు నెలల నుంచి వేచి చూశామని,ఓపిక నశించి విధిలేని పరిస్థితుల్లో నల్లబ్యాడ్జీలతో విధులు నిర్వహించామని మమత పేర్కొన్నారు.ప్రభుత్వం పట్టించుకోకుంటే ఈనెల 25 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామని ఉద్యోగుల పక్షాన పడాల మమత ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## పూడూర్-కొడిమ్యాల రోడ్డును మరమ్మత్తులు చేపిస్తా

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలం పూడూర్ నుండి, డబ్బుతిమ్మయ్యపల్లి -జగిత్యాల వరకు 5.40 లక్షలతో బీటి రోడ్డు మరమ్మత్తుల కోసం సాంక్షన్ అయ్యి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన చేపడతామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం పూడూర్-కొడిమ్యాల చెడిపోయిన రోడ్డును స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడారు.నిత్యం రద్దీ ఉండే కొడిమ్యాల-పూడూర్ రోడ్డు గుంతలు గుంతలు ఉండటం వలన ప్రయాణికులకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని ప్రమాదాలు జరుగుతున్నాయని త్వరితగతిన పనులు ప్రారంభించి పూర్తి చెయ్యాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్, మాజీ కెడిసిసిబి డైరెక్టర్ గుడి మల్లికార్జున్‌రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి,మాజీ సర్పంచులు ఐలయ్య, ప్రభాకర్‌రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్లు కాడారి మల్లేశం,భూషన్‌రెడ్డి, నాయకులు జామల్పురి రాజేంధర్, రాఘవరెడ్డి, చంద్రారెడ్డి, ప్రసాద్, జితేంధర్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి,రాజు,మ్యాక శ్రీను,మల్లేశం, కిషన్‌రెడ్డి, దోమకొండ నర్సయ్య,ప్రశాంత్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్,నాగార్జున్,కవ్వం మధు,మహేష్,రంజిత్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## విప్ లక్ష్మణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్యులు



గొల్లపల్లి,ప్రభాతవార్త :

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గొల్లపల్లి ఆర్యవైశ్య నాయకులు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు.గొల్లపల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య వృద్ధాశ్రమానికి ఎకరం భూమి కేటాయించాలని లక్ష్మణ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు.గత ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించి ఆర్యవైశ్యులు ఆకాంక్షలు నెరవేర్చారని అన్నారు.గత ప్రభుత్వంలో కార్పొరేషన్ కోసం రిలే నిరాహార దీక్షలు చేసిన పట్టించుకోలేదని అన్నారు.మా ఆకాంక్షలు నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు.అనంతరం ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ చైర్మన్‌గా నియమితులైన జక్కు రవీంధర్‌కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ కటకం భాస్కర్,మాజీ పట్టణ అధ్యక్షులు రేణికుంట రాజేశం,ఎల్లెంకి రమేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

## బిసి గురుకుల కళాశాలలో ఇంటర్,డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి

**ఆర్‌జెసి సెట్ ఆర్డిసి సెట్ పరీక్షలకు ధరఖాస్తుల ఆహ్వానం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మహాత్మగాంధీ జ్యోతిబా పూలే తెలంగాణ బిసి సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ కోర్సులలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను ప్రవేశాల కొరకు నిర్వహించే ఎమ్‌జెపిటిబిసిడబ్ల్యూ ఆర్‌జెసి సెట్ 2024 కొరకు అర్హులైన 10వ తరగతి (ప్రస్తుతం పరీక్షలు రాస్తున్న) విద్యార్థుల నుండి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు ఆహ్వానించడమైనది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 బాలుర గురుకుల జూనియర్ కళాశాలలు,13 బాలికల జూనియర్ కళాశాలలు కలవు.ఎంపిసి బైపిసి,సిఇసి, ఎంఇసి,హెచ్ఇసితో పాటు వృత్తి విద్యా కోర్సులు కూడా కలవు.అదే విధంగా బిసి,ఎస్సీ,మరియు గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో ప్రవేశం కొరకు నిర్వహించే ఉమ్మడి ఆర్‌డిసి సెట్ కొరకు అర్హులైన ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థుల నుండి ధరఖాస్తులు కోరనైనది. ధరఖాస్తు చివరి తేది 12 ఏప్రిల్ 2024.పరీక్ష తేది 28 ఏప్రిల్ 2024.

## ప్రభుత్వ విప్‌కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

భీమారం,ప్రభాతవార్త :



కథలాపూర్,భీమారం మండలంలోని వరద కాలువలో నీళ్లు అడుగంటడంతో రైతుల పంట పొలాలు ఎండిపోవడంతో రైతులందరి తరపున మన్నెగూడెం గ్రామానికి చెందిన గంట శంకర్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కి ఫోన్ చేసి విషయం తెలపడంతో వెంటనే స్పందించి డిఈకి ఫోన్ చేసి రైతుల సమస్యలు తెలపగా పై నుండి కిందకు నీళ్లు వదలడంతో కథలాపూర్,భీమారం మండల రైతులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

బుగ్గారం,ప్రభాతవార్త :

బుగ్గార మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు 148 మందికి 148 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి బత్తుల భూమయ్య తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుగ్గారం పరీక్ష కేంద్రంలో సోమవారం రోజున ప్రారంభమైన పదవ తరగతి తెలుగు పరీక్షకు 148 మంది విద్యార్థులు హాజరైనారు.పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండ్‌గా బి.జీవన్‌కుమార్,డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌గా వసంతరాణి,వెహికల్ ఇంచార్జీ,సెట్టింగ్ స్క్వాడ్‌గా చంద్రశేఖర్‌లు వ్యవహరించారు.

## ఇంటర్,డిగ్రీ ప్రవేశ పరీక్షల ధరఖాస్తుల ఆహ్వానం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బిసి సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ కోర్సులలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కొరకు నిర్వహించే ఎమ్‌జెపిటిబిసిడబ్ల్యూ ఆర్‌జెసి సెట్ -2024 కొరకు అర్హులైన 10వ తరగతి అనగా ప్రస్తుతం పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని అవాల పద్మ పెగడపలి (గొల్లపల్లి) బాలికల పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఎంపిసి, బైపిసి,సిఇసి,ఎంఇసి,హెచ్ఇసితో పాటు వృత్తి విద్యా కోర్సులు కూడా కలవు.అదే విధంగా బిసి,ఎస్సీ,మరియు గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో ప్రవేశం కొరకు నిర్వహించే ఉమ్మడి ఆర్‌డిసి సెట్ కొరకు అర్హులైన ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు ం చేయాలని తెలిపారు.

జగిత్యాల వార్త



జగిత్యాల, సారంగపూర్, భీర్‌పూర్, మల్యాల, కోడిమ్యాల,భీమారం

## చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన చిలుపూరి వేణు దీవ దంపతుల 4 సంవత్సరాలు చిన్నారి సాన్విశ్రీ హాస్పిటల్లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి నారాయణగౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి,యూత్ కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షులు ముత్యం శంకర్, తిరుపతిరెడ్డి, జితేంధర్‌రెడ్డి, సురేంధర్‌రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్,తదితరులు ఉన్నారు.

## బ్యాంకింగ్ ఉచిత శిక్షణ ఉద్యోగ కల్పనకు ధరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్స్ ద్వారా హైదరాబాద్‌లో బ్యాకింగ్ అండ్ ఫైనాన్స్‌లో 2 నెలల నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు జగిత్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయిబాబా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ట్రైనింగ్ ప్రోగ్రాం పూర్తయిన తర్వాత ప్రైవేట్ బ్యాంకుల్లో ప్లేస్‌మెంట్ ఉంటుందన్నారు.గ్రాడ్యుయేట్ ,26 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అభ్యర్థులు మార్చి 25.03.2024 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాల్సి పై శిక్షణ కార్యక్రమానికి కేవలం బిసి అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు.ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్‌ను 31.03.2024న ఉమ్మడి జిల్లా కరీంనగర్‌లో నిర్వహిస్తారు. అర్హులైన అభ్యర్థులు వెబ్‌సైట్‌లో 25.03.2024 వరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చు.అభ్యర్థి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5 లక్షల లోపుఉండాలి.ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా 30 మంది అభ్యర్థులను ఎంపిక చేసి ఉచిత శిక్షణ ఇవ్వబడుతుంది.మరింత సమాచారం కొరకు 040-29303130ని సంప్రదించాలని సూచించారు.

## విజయ సంకల్ప సభకి తరలివెళ్లిన బిజెపి నాయకులు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాలలో విజయ సంకల్ప సభ మోడీ బహిరంగ సభకి కొడిమ్యాల మండలం నుండి సోమవారం 60 టాటా ఎసీ వాహనాల్లో 745 మంది తరలివెళ్లడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు రవీంధర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ సభకి మహిళలు స్వచ్ఛందంగా తరలిరావడం హర్షనీయమని అన్నారు.మోడీ సభకి నాయ కులు కార్యకర్తలు బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. తరలివెళ్లిన వారిలో బిజెపి మండల నాయకులు బుచ్చి రాములు, శ్రీనివాస్‌రెడ్డి రాజేశం శోభన్, నరేష్, అరుణ్‌కుమార్, హరీష్, రామచంద్ర రావు, నరసింహారెడ్డి,నాగరాజు,శేఖర్,మహిళా మోర్చా నాయకురాలు పద్మ,అనూషరెడ్డి,లహరి,పల్లవి,నాయకులు మచ్చ రాజు,భూమేష్, మహేంధర్, చిరంజీవి, రాకేష్,సాయిబాబా, అన్వేష్, శ్రీను, మల్లేశం,ప్రేమ్ శంకర్,యువకులు మహిళలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేములవాడ అర్బన్ వైస్ ఎంపిపి కాంగ్రెస్ పార్టీ కైవసం



వేములవాడ రూరల్, ప్రభాత వార్త:
వేములవాడ అర్బన్ వైస్ ఎంపిపి ఆర్సీ రావు (బిఆర్ఎస్) రాజీనామాతో ఖాళీ అయిన వైస్ ఎంపిపి పదవిని మెజార్టీ సభ్యుల ఆమోదంతో వైస్ ఎంపిపిగా వనపర్తి దేవరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ సమక్షంలో జరిగింది.

## పార్లమెంట్ ఎన్నికలు సక్రమంగా నిర్వహణకు సహకరించాలి

-చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు



కోనరావుపేట,ప్రభాతవార్త:
వచ్చే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌కు సీఐగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా వచ్చారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవ్వరూ కూడా నిబంధనలు ఉల్లంఘించవద్దన్నారు. గ్రామాల్లో దొంగల నివారణకు సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్వచ్ఛంద సంస్థలు,దాతలు ముందుకు రావాలన్నారు. కొత్తగా,అనుమానంగా తిరుగుతున్న వారి సమచారంను వెంటనే పోలీసులకు అందించాలన్నారు. అభ్యంతరకర పోస్టులను సోషల్ మీడియాలో పోస్టు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అడ్మిన్లు వారి పై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ఈ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించడంతో ఈ ప్రాంతం పై పూర్తి అవగాహన ఉందని, తిరిగి ఇదే స్టేషన్‌కు సీఐగా రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల కోసం మండల ప్రజలు సహకరించాలని సీఐ వెంకటేశ్వర్లు కోరారు. ఈ సమావేశంలో ఎస్సై అంజనేయులు,ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్‌పార్టీలోకి మాజీ సర్పంచ్



కోనరావుపేట,ప్రభాతవార్త:
కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నందగిరి అంజయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ సర్పంచ్‌గా గ్రామానికి మెరుగైనా సేవలందించిన అంజయ్య కొంత కాలంగా రాజకీయ పార్టీలకు దూరంగా ఉన్నారు. గ్రామానికి విచ్చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపుకోసం సైనికునిలాగా పని చేస్తామన్నారు.

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం

కోనరావుపేట,ప్రభాతవార్త:
కోనరావుపేట మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయాన్నే విద్యార్థులు పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోగా, కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. మండలంలో కోనరావుపేట జడ్పీ ఉన్నత పాఠశాల, మోడల్ పాఠశాల, ధర్మారం జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు పరీక్షలకు హాజరైయ్యారు. కోనరావుపేట పరీక్ష కేంద్రం పరిధిలో 140 మంది విద్యార్థులకు పరీక్షలు రాయాల్సి ఉండగా, ఒక విద్యార్థి మాత్రం పరీక్షలకు హాజరు కాలేదు. మోడల్ పాఠశాలలో 133 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా, ధర్మారంలో 103 మంది పరీక్షలు రాశారు. మొదటి ఒక విద్యార్థి పరీక్షలు హాజరు కాకపోయిన, పరీక్షలు మాత్రం ప్రశాంతంగా నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించారు.

## పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు హర్షనీయం

రామగిరి-ప్రభాతవార్త
ఇటీవల జరిగిన మంత్రి మండలి సమావేశంలో పలు విషయాలపై చర్చించి పలు తీర్మాణాలతో పాటు 16 కార్పోరేషన్ ల ఏర్పాటుకు ఆమోదం తెలపడం అందులో నేతన్నలు,పద్మశాలీల అభివృద్ధి కొరకు పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటుకు ఆమోదం చేయడం పట్ల రామగిరి మండలానికి చెందిన పద్మ శాలీలు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ పోరాటంలో తొలి,మలి దశ పోరాట ఉద్యమంలో పద్మశాలీల పాత్ర చాలా ఉందని అటువంటి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలను ఆదుకోవడంలో భారాస ప్రభుత్వం చిన్న చూపు చూసిందని,వారి ఉపాధి,సంక్షేమం కోసం కనీస ఏర్పాట్లు కోసం ఎలాంటి కార్యక్రమం చేయలేదని,నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం పద్మశాలీల అభివృద్ధికై ఆలోచన చేయడం పట్ల హర్షం తెలియజేస్తూ,కార్పోరేషన్ ఏర్పాటుకు ఆమోదం చేసినందుకు అలాగే తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ గా పద్మశాల కులస్తుడు మాజీ శాసన సభ్యులు ఈరవత్రి అనీల్ కుమార్ ను నియమించడం పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఐటీ శ్రీధర్ బాబు కు పద్మశాలీల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయుకుటు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వ్యక్తుల మీద కేసు నమోదు

-ఎస్సై కాటారపు సందీప్

రామగిరి-ప్రభాతవార్త
రామగిరి పోలీస్ స్టేషన్ పరిధి,బేగంపేట గ్రామ శివారులో గల గుట్ట ప్రాంతంలో కొందరు వ్యక్తులు రహస్యంగా డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతున్నారు అనే పక్కా సమాచారం తో రామగిరి ఎస్సై కాటారపు సందీప్ కుమార్ తన సిబ్బంది తో ఆదివారం రాత్రి స్థావరం పై దాడి చేశారు. ఎనిమిది మంది జూదరులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 93,950 రూపాయలను స్వాదినం చేసుకున్నారు.వారిపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.పేకాట ఆడుతున్న వారిలో బేగంపేట గ్రామానికి చెందిన బిటుకు కొమురయ్య,తోట రాజ్‌కుమార్,తాళ్ళపెల్లి నరేష్,గరిగంటి సదయ్య,ఎండి ఆజీద్,పోతరవేణి శంకర్,తాళ్ళ రాజయ్య,కుంట రాజు ఉన్నారని ఎస్సై తెలిపారు.

## ఎంపివో పై ఎంపిపి చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన



ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల మండలం నాగర్ కర్నూల్ జిల్లా కోడేరులో ఎంపివో పై ఎంపిపి దాడిని ఖండిస్తూ తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా ఓదెల మండల అధ్యక్షుడు ముడికే కిరణ్ ఆధ్వర్యంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపివో కె. భాస్కర్ మాట్లాడుతూ... నాగర్‌కర్నూల్ జిల్లా మండలం కోడేరు లో ఎంపివో పై ఎంపిపి చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ వారిపై చట్టపరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు మరి ఎక్కడ చోటు చేసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ పిలుపు మేరకు నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంపిడివో జి. తిరుపతి, ఎంపివో కె. భాస్కర్, సూపరిండెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ వెంకట చారి, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యాల సందీప్, జిల్లా ఉపాధ్యక్షుడు భాను ప్రసాద్, ఇతర గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, దిలీప్, శంకర్, వెంకటేష్, సత్యనారాయణరెడ్డి, ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్, రేణుక, సాహబుద్దీన్, మీనా, అనిత, నవ్య, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో డ్యాన్స్ చేస్తూ గుండెపోటుతో మృతి

ఓదెల, ప్రభాత వార్త:
వివాహ వేడుకలలో పాల్గొని భరత్ లో డాన్స్ చేస్తూ గుండెపోటుతో వినయ్ కుమార్ (35)అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల వివరాల మేరకు కొలనూర్ గ్రామంలో భరత్ లో డ్యాన్స్ చేస్తూ వినయ్ కుమార్ గుండెపోటుతో పడిపోవడంతో స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అతని భార్య రావుల పల్లవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్ఐ అశోక్ రెడ్డి తెలిపారు.

# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## మృతుని కుటుంబానికి సాయం అందించిన ఎమ్మెల్యే



మల్యాల, ప్రభాత వార్త:
మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన పసుపులేటి శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ ఎంపిపి ఆదిరెడ్డి, చొప్పదండి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యపు శంకర్, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్, నాయకులు మిలిటరీ శ్రీను పాల్గొన్నారు.

## బిఎస్‌పి పార్టీకి రాజీనామా చేసిన పల్లె రాకేష్

ఓదెల, ప్రభాత వార్త:



బిఎస్‌పి పార్టీ మండల అధ్యక్షులుగా కొనసాగుతున్న పల్లె రాకేష్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ.... బిఎస్‌పి రాష్ట్రానికి అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా, అలాగే పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ దాసరి ఉషా పార్టీకి రాజీనామా అనంతరం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, నన్ను నాయకునిగా తీర్చిదిద్దిన పార్టీకి రుణపడి ఉంటానని వారన్నారు. అలాగే మా భవిష్యత్తు కార్యచరణ తొందరలోనే ప్రకటిస్తానని తెలిపారు. వీరితో పాటుగా మండల ఉపాధ్యక్షులు బీరం రవి, మండల కార్యదర్శి సంపత్, శేఖర్, రాజ్ కుమార్, ఎనుగుల కుమార్ లు బిఎస్‌పి పార్టీకి రాజీనామా చేశారు.

## వేములవాడ అర్బన్ మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:



వేములవాడ అర్బన్ మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక సోమవారం జరిగింది. అర్బన్ మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులుగా (సంకెపల్లి ఎంపిటిసి) బుర్ర హరిక శేఖర్ ను ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా (రుద్రవరం ఎంపిటిసి) గాలిపల్లి సువర్ణస్వామి, ప్రధాన కార్యదర్శిగా (అనుపురం ఎంపిటిసి) బాస రాజశేఖర్ లను ఎన్నుకున్నట్లు వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లి కనకయ్య తెలిపారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు.

===========
ఫైల్ నెం: 16 ఒడె
===========
ఫోటో రైటప్: 01)
===========

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జడ్పి సిఈవో ఉమారాణి**

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణపు పనులను వేగవంతం చేయాలని జడ్పి సిఈవో ఉమారాణి అన్నారు. మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను సోమవారం ఆమె పరిశీలించారు. అలాగే రామారావుపల్లె గ్రామంలో సైడ్ డ్రైన్ పనులను పరిశీలించి, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణ దశలో ఉన్న 20 పడకల ఆసుపత్రి, రాంరావుపల్లి గ్రామంలో సైడ్ డ్రైన్ పనులను సందర్శించి, పలు శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండేలా నిర్మాణం అవుతున్న ఆసుపత్రి పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఓ బండి ప్రదీప్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి సిఈవోకు ఎంపిడిఓ



ప్రదీప్, మండల పరిషత్ సిబ్బంది కార్యాలయంలో స్వాగతం పలికి సన్మానించారు.

## పదవతరగతి పరీక్షలు ప్రారంభం



జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదోతరగతి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 261 మంది విద్యార్థులు పూర్తిస్థాయిలో పాల్గొన్నారని డీవో సత్యం తెలిపారు. సిఎస్ సదయ్య,ప్రత్యేక స్కాడ్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద గట్టి నిఘా

– పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పదవ తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభమైన దృష్ట్యా జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ తెలటిపారు. ఎసిపి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రాల వద్ద తమ సిబ్బందితో నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, పరీక్ష కేంద్రాల సమీపంలో ఎవరూ కూడా ఉండకూడదని, పరీక్ష కేంద్రాలలోనికి ముబైల్ ఫోన్‌లు తీసుకుపోకూడదని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు పరీక్ష ముగిసే వరకు మూసివేయాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ బందోబస్తు కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మణ రావు, రూరల్ ఎస్ఐ మల్లేశం పాల్గొన్నారు.

## చెరువు,కుంటలలో ఉన్న పూడిక తొలగించి హద్దులు ఏర్పాటు చేయాలి

**- మంత్రి ఉత్తమ్‌ను కోరిన మత్స్య కార్మికసంఘం నాయకులు**

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 18 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలో ఉన్న చెరువు, కుంటలలో పూడిక తొలగించి హద్దు రాళ్ళను ఏర్పాటు చేయాలని కోరుతూ మత్స్య కార్మిక సంఘం నాయకులు సోమవారం హైదరాబాద్‌లో పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు శీలం శ్రీను, కార్యదర్శి చింతకాయల రాములు మాట్లాడుతూ... హుజూర్‌నగర్‌లోని ఊర చెరువును మినిట్యాంక్ బండ్‌గా నిర్మించేందుకు గతంలో నిధులు విడుదలైనాయని ఈ పనులను పూర్తిస్థాయిలో త్వరితగతిన నిర్మించేలా చూడాలన్నారు. అలాగే పట్టణంలోని అల్లకసింగారి కుంట, బట్టరవారికుంట, పోతిరేనికుంట, ఊరచెరువు, తుమ్మకుంటలు పూర్తిగా పూడిక నిండి కుంచించుపోయాయని తెలిపారు. వెంటనే ఈ చెరువులో పూడిక తొలగించడమే కాకుండా చెరువు సరిహద్దులు ఏర్పాటు చేసి వాటిని కాపాడాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి నర్సయ్య, చింతకాయల మల్లయ్య, శీలం వెంకన్న, ములకలపల్లి సీతారాములు, ములకలపల్లి గోపమ్మ, చింతకాయల యశోధ, తదితరులు పాల్గొన్నారు.

## 20న బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమావేశం

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 18 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశం హుజూర్‌నగర్ పట్టణంలని మేళ్ళచెర్వు రోడ్డులో గల శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు ఈనెల 20న బుధవారం 2గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డిలు హజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి నియోజవర్గంలోని పార్టీ అధ్యక్ష్య, కార్యవర్గ, అనుబంధ సంఘాల నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, డీసీసీబీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, పీఏసీఎస్ చైర్మన్‌లు, రైతు సమన్వయ సమితి సభ్యులు, పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, సానుబూతిపరులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రక్తదానం ప్రాణదానం

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 18 ప్రభాతవార్త*



ఆపదలో ఉన్న వ్యక్తులకు అవస రమైనప్పుడు రక్తదానం అంది ంచడం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చు అని సూర్యపేట బ్లడ్ సోల్జర్స్ ఫాం డేషన్, డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్‌లు దగ్గుపాటి బాబురావు, నజీర్ బాబాలు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఎల్లమ్మ అనారోగ్యంతో సూర్యపేట ఏరియా ఆసుప్రతిలో చికిత్స కోసం రక్తం అవసరమని సంప్రదించడంతో బ్లడ్ డోనర్ నరేష్ ద్వారా రోగికి అవసరమైన రక్తాన్ని అందించడం జరిగిందన్నారు. పేదలకు, వివిధ చికిత్సల కోసం అలాగే రహదారి యాక్సిడెంట్లలో బాధితులకు రక్తం అవసరమైనప్పుడు వెంటనే వారికి తమ సేవలందిస్తున్నట్లు తెలిపారు. రక్తదానంతో మరోక్క జీవితానికి ప్రాణదానం చేయవచ్చు అందుకే ప్రతిఒక్కరు రక్తదానం చేయాలని కోరారు.

## 20న వాహానాల వేలం

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 18 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహానాలను ఈ నెల 20న హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో జిల్లా ఎక్సైజ్ అదికారి ఆర్. లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జున్‌రెడ్డి సోమవారం తెలిపారు. మొత్తం 10వాహానాలను 20తేదిన ఉదయం 10గంటలకు వేలం వేయడం జరుగుతుందని ఈ వేలంలో పాల్గొనదలచిన వారు 19వ తేదిన స్టేషన్ ముందస్తుగా ధరవత్ రుసుము చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

## సీనియర్ కాంగ్రెస్ నేత భాస్కర్‌రావుకు పరామర్శ

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 18 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కరుని రామారావును స్థానిక కాంగ్రెస్ నేతలు సోమవారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల నందిగామలో కుతూరి ఇంటికి వెళ్ళి అక్కడ క్రింద పడడంతో కూడి చేయి విరిగి షోల్డర్ బోన్‌కు గాయమైంది. విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు పోతుల జ్ఞానయ్య, మాజీ డీసీసీ ఉపాధ్యాక్షులు మన్సూర్ అలీ, నాయకులు ముశం సత్యనారాయణ, ఐల వెంకన్న గౌడ్, షేక్ బిక్కన్ సాబ్, భూతం గిరి రజాక్‌బాబాలు ఆయనను పరామర్శించి త్వరగా కోలుకుంటారని తెలిపారు.

## రాజన్న సిరిసిల్ల వార్త



**సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట**

## నేడు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి సేవా సమితి ఆర్జీ 1 ఆధ్వర్యంలో మాత రిసెర్చి ఇనిస్టూట్ డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆయుర్వేద స్పెషలిస్ట్ ఆర్‌సిఓఎ క్లబ్‌లో ఆయుర్వేద మెడికల్ క్యాంప్ నేడు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నిర్వహిస్తున్నారని జిఎం చింతల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మెడికల్ క్యాంప్‌లో వివిధ రకాలైన అనారోగ్య సమస్యలు, చర్మ వ్యాధులు, మోకాళ్ల నొప్పులు, బిపి, షుగర్, థైరాయిడ్, మలబద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీ వ్యాధులు, ఇంగ్లీష్ మందులచే తక్కువ కాని మొండి వ్యాధుల కోసం ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పారిశ్రామిక ప్రాంత ప్రజలు, సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బాలరాజుపల్లిలో బస్సు ప్రారంభం


జూలపల్లి,ప్రభాతవార్త :



బస్సు ప్రారంభం,ఈ మేరకు సోమవారం రోజున జూలపల్లి మండలంలోని బాలరాజుపల్లి గ్రామ ప్రజల చిరకాల వాంఛ ఆర్టీసీ బస్సు సౌకర్యం కొరకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ఆర్టీసీ డిఎంతో మాట్లాడి సోమవారం నుండి బాలరాజుపల్లి మీదిగా జూలపల్లి,చొప్పదండి బస్సును ప్రారంభించడం జరిగింది. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కి బాలరాజులపల్లి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు,ఈ కార్యక్రమంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు సంజీవ్,కోరికంటి మల్లయ్య,యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి అసెంబ్లీ కార్యదర్శిగా గాజిరెడ్డి దేవేందర్‌రెడ్డి,కొట్టే సంజీవ్,తోట శంకరయ్య, రేశవేణి మల్లయ్య, కుంటూరి లక్ష్మణ్,తిరుపతి,నలిగేటి ఓదెలు,సతీష్,రాములు,స్వామి,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన దొమ్మటి లక్ష్మయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ల్మోయ్య తన కొడుకు తిరుపతితో బంధువుల శుభకార్యానికి ద్విచక్ర విహనంపై వెళ్లి వస్తుండగా మండలంలోని గంగారం క్రాస్ వద్ద ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో లక్ష్మయ్య,తిరుపతిలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మయ్య మరణించాడు. తిరుపతి స్వల్ప గాయాలతో చికిత్స పొందుతున్నాడు. క్షతగాత్రుల కుటుంబీకురాలు దొమ్మటి శంకరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఓంకార్‌యాదవ్ తెలిపారు.

## ప్రశాంతంగా ఎస్ఎస్సీ పరీక్షలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం నుండి ప్రారంభమైన పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు డివో రమేష్ తెలిపారు. ధూళికట్ట,సుల్తాన్‌పూర్ పాఠశాలల విద్యార్థులు కూడా ఎలిగేడు సెంటర్లోనే పరీక్షలు రాస్తుండడంతో విద్యార్థులు సమయానికి పరీక్షలకు హాజరైనారు. 88 మంది విద్యార్థులకు గాను ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరు అయ్యింది. ఏ సంఘటనలు జరగకుండా జూలపల్లి ఎస్సై శ్రీధర్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్‌తో కలిసి లోక్ సభ ఎన్నికల నిర్వహణ నేథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేష్ల స్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. రాత్రి 10గంటల నుంచి ఉదయం 6గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలు లేదని, రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులటు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించవద్దని ఎన్నికల అధికారి తెలిపారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు స్వీకరించేందుకు జిల్లాలో 24గంటలు పని చేసే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని, సివిజిల్ యప్‌లో నమోదైన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు, బెదిరింపులకు గురి చేయడం, తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలని, ఓటరు జాబితాలో తమ పేరును ప్రతి ఒక్కరూ చెక్ చేసుకోవాలని, ఓటరు జాబితాలో పేరు లేని పక్షంలో దరఖాస్తు చేసుకోవాలని, నూతన ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# పేరుకే కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు

**- ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులు - ఇష్టానుసారంగా సిగ్నల్స్ బ్రేక్**



**కోరుట్ల, ప్రభాతవార్త:** కోరుట్ల పట్టణం అభివృద్ధిలో దూసుకుపోతుండడం, డివిజన్ కేంద్రంగా ఉండడం, నిత్యం వేలాది వాహనాలు జాతీయ రహదారి గుండా వెళ్లడం, పట్టణ ప్రజలతో పాటూ చుట్టు ప్రక్కన గ్రామాలకు చెందిన ప్రజలు మార్కెటింగ్ కోసం రావడంతో కోరుట్ల పట్టణం బిజీ పట్టణంగా మారిపోయింది. ఇది గమనించిన గత ప్రభుత్వ పాలకులు, అధికారులు కోరుట్లలోని కల్లూర్‌రోడ్, గాంధీచౌరస్తా వద్ద సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేశారు. గత సంవత్సరం కాలం నుండి ఈ సిగ్నల్స్ పనిచేస్తున్నా సిగ్నిల్స్‌ను పట్టించుకునే నాధుడే కరువయ్యారు. పేరుకే కూడళ్లలో ఏర్పాటు చేసిన ఈ సిగ్నిల్స్‌ను ఇష్టానుసారంగా బ్రేక్ చేస్తూ ట్రాఫిక్ నిబంధలను ఉల్లంఘిస్తున్నారు. కోరుట్ల పట్టణం గుండా జాతీయ రహదారి నిజామాబాద్ నుండి జగిత్యాల మీదుగా ఇటు కరీంనగర్, అటు మంచిర్యాల వరకు ఉండడంతో వందలాది లారీలతో పాటూ వేలాది వాహనాలు ఈ రోడ్డు తిరుగుతున్నాయి. ఈ సిగ్నిల్స్‌ను ద్విచక్రవాహనదారులే కాకుండా ఆటోలు, లారీలు, ఆర్టీసీ బస్సులు సైతం బ్రేక్ చేస్తుండడం విడ్డూరం. ఆర్టీసీ బస్సు, లారీ, వ్యాన్‌ల డ్రైవర్లు ప్రతి పట్టణంలో ఉన్న సిగ్నిల్స్‌ను ఫాలో అవుతుంటాయి కానీ కోరుట్లలో మాత్రం వారు సైతం ఈ సిగ్నిల్స్‌ను పట్టించుకోవడం లేదు. ఈ సిగ్నల్స్ వద్ద ట్రాఫిక్ కానిస్టేబుల్స్, కెమెరాలు ఏర్పాటు బిగించి జరిమానాలు విధించడం ద్వారా వాహనదారులు నిబంధనలు పాటించే అవకాశం ఉంటుందని పట్టణ ప్రముఖులు కోరుతున్నారు.

**ఈ సిగ్నిల్స్ వద్ద కెమెరాలుండవు.. ట్రాఫిక్ కానిస్టేబుల్స్ కనబడడు**

కోరుట్ల పట్టణానికి 24కిలోమీటర్ల దూరంలో ఉన్న జగిత్యాల జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద కెమెరాలతో పాటూ ట్రాఫిక్ కానిస్టేబుల్ ఉంటుంటారు. కానీ కోరుట్లలో ఏర్పాటు చేసిన ఈ సిగ్నల్స్ వద్ద కెమెరాలుండవు.. ట్రాఫిక్ కానిస్టేబుల్ కనబడరు. దీంతో వాహనదారులు ఇష్టానుసారంగా నడుపుతుండడంతో చిన్నచిన్న ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

**ట్రాఫిక్ కానిస్టేబుల్‌లను నియమించాలి : సామాజిక కార్యకర్త పుప్పాల నాగరాజు**



పట్టణంలో రెండు చోట్ల ఏర్పాటు చేసిన సిగ్నిల్స్ వద్ద సమానుకూలంగా ట్రాఫిక్ కానిస్టేబుల్స్‌ను ఏర్పాటు చేయాలి. కొంత మంది ఆకతాయిలు సిగ్నల్స్ వద్ద ర్యాస్ డ్రైవింగ్ చేయడం వద్ద వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ - కానిస్టేబుల్స్ ఉండడం ద్వారా కొంత వారిని అరికట్టే అవకాశం ఉంది.

**కెమెరాలు ఏర్పాటు చేసి జరిమానాలు విధించాలి : యువజన సంఘాల నాయకులు తిరునగరి రమణ**



పట్టణంలోని కల్లూర్‌రోడ్, గాంధీ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద కెమెరాలు ఏర్పాటు చేసి జరిమానాలు విధించడం ద్వారా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తారన్నారు. కూడళ్ల వద్ద ఎలాంటి నిబంధనలను అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తి గజిబిజిగా తయారైంది.

# అంబేద్కర్ విజ్ఞాన భవన్ నిర్మాణం చేపట్టాలి

**- కలెక్టర్‌కు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి వినతి**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విజ్ఞాన భవన్ నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. గత ప్రభుత్వం 2019లో ఆమోదం తెలిపిన టియుఎఫ్ఐడిసి నిధులతో అంబేద్కర్ విజ్ఞాన భవన్ నిర్మించేందుకు రైల్వే స్టేషన్ రోడ్లో ట్రినిటి కాలేజీకి ఎదురుగా గల ఆబాది భూమిని ఆర్అండ్‌బి డిపార్ట్‌మెంట్‌కి అప్పటి జిల్లా కలెక్టర్ కౌన్సెలర్ తీర్మాణంతో భూమి కేటాయించడం జరిగిందని, బడ్జెట్ కూడా విడుదల చేయడం జరిగిందని, అయినప్పటికీ సుమారు ఇన్ని సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు అంబేద్కర్ విజ్ఞాన భవన్ పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. ఇప్పటికైనా అంబేద్కర్ విజ్ఞాన భవన్ నిర్మాణం చేపట్టి అట్టడుగు వర్గాలకు చెందిన యువతి, యువకులకు పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు ఈ కేంద్రం చాలా అవసరం ఉంటుందని, వెంటనే ప్రభుత్వం స్పందించి అంబేద్కర్ విజ్ఞాన భవన్ నిర్మాణం చేపట్టాలని ఈ వినతి ద్వారా కోరారు. వినతి అందించిన వారిలో సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి సీపల్లి రవీందర్ ఉన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**




**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి క్షేత్రంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ధర్మపురి క్షేత్రంలో ఈనెల 20న బ్రహ్మోత్సవాలు ప్రారంభించినందున అందుకోసం నిర్వహిస్తున్న ఏర్పాట్లను లక్ష్మణ్ కుమార్ సోమవారం కాంగ్రెస్ నాయకులతో కలసి పరిశీలించారు. నంది చౌక్, దేవాలయం, కోనేరు, గోదావరి తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి తీర ప్రాంతాన ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నూతనంగా ఏర్పాటు చేసిన దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులను అభినందిస్తూ, వారు అధికారులతో కలిసి సమన్వయంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, ఉపాధ్యాక్షుడు వేముల రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కు రవీంధర్, సీపతి సత్యనారాయణ, మహేంధర్, రంగు అశోక్, తదితరులు ఉన్నారు.

# మంథని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా రమ సురేష్‌రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక




**- వైస్‌చైర్మన్‌గా సీపతి బానయ్య - సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు**

**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పెంద్రు రమ సురేష్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. సోమవారం జరిగిన మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చేర్మన్ ఎన్నికల్లో 9మంది కౌన్సిలర్లు పాల్గొనగా చైర్‌పర్సన్‌గా 13వ వార్డు కౌన్సిలర్ పెంద్రు రమసురేష్‌రెడ్డిని కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోగా వైస్ చైర్మన్‌గా 10వ వార్డు కౌన్సిలర్ సీపతి బానయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ ఎన్నికకు ఆర్డీవో హనుమ నాయక్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జునస్వామి వ్యవహరించారు. ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లతో ఎన్నికల అధికారి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రేస్ శ్రేణులు నూతంగా ఎన్నికైన చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లను ఘనంగా సన్మానించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, ఎంపిపి కొండ శంకర్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పెంద్రు సురేష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, ముస్కుల లోకేందర్‌రెడ్డి, సంతోష్‌కుమార్, నూకల బానయ్య, శ్రీరంభట్ల సంతోషిణీ శ్రీనివాస్, కుదుదుల వెంకన్న, మాచిడి రవితేజగౌడ్, ఆజీంఖాన్, బండారి ప్రసాద్, పర్శవేన మోహన్‌యాదవ్, మంథని సత్యం, పేరవేన లింగయ్యయాదవ్, రాంరాజశేఖర్, ఆర్ల నాగరాజు, జమీల్‌అహ్మద్, ఆరెల్లి కిరణ్‌గౌడ్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంథని సిఐ వెంకటేశ్వర్, ఎస్సై వెంకట కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# తనిఖీలలో నిర్లక్ష్యం తగదు సూక్ష్మదృష్టితో పకడ్బందీగా జరగాలి

**- ఏసిపి శ్రీనివాస్‌జీ - చెక్‌పోస్టుల ఏర్పాటు**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త** కొద్దిరోజుల్లో జరుగనున్న పార్లమెంట్ సాధారణ ఎన్నికల నిబంధనలు అమలులోకి రాగానే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లోని పోలీస్, రెవెన్యూ, పంచాయితీరాజ్ శాఖల అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. ఎన్నికల నిబంధనలలో భాగంగా హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ప్రజలు ప్రశాంత వాతవరణంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలీస్ యంత్రాంగం పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టింది. అందులో భాగంగానే సోమవారం సాయంత్రం ఇల్లందకుంట మండల కేంద్రానికి సమీపంలో కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల సరిహద్దులోని సిరిసేడు గ్రామ శివారులో హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ, హుజురాబాద్ ఆర్డీవో, డివిజన్ ఎన్నికల అధికారి రమేష్‌బాబులు సందర్శించి, పరిసరాలను పరిశీలించారు. రెండు జిల్లాల సరిహద్దుల్లో మొట్టమొదటి చెక్‌పోస్టును ఏర్పాటు చేసి, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి రమేష్‌బాబు, ఏసిపి శ్రీనివాస్‌జీ, స్థానిక తహసిల్దార్ రాణి, హుజురాబాద్ తహసిల్దార్ విజయ్‌కుమార్, ఎంపిడివో, డిప్యూటీ తహసిల్దార్ వరలక్ష్మి, ఎస్సై రాజ్‌కుమార్, ఇతర అధికారులతో పలు విధాలుగా చర్చలు జరిపారు. వారు మాట్లాడుతూ చెక్‌పోస్ట్ వద్ద నిర్వహించవల్సిన కట్టుదిట్టమైన చర్యలు సిబ్బందికి సూచించారు. ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటేడ్ చెక్‌పోస్ట్ మీదుగా పెద్దమొత్తంలో నగదు, అక్రమ మద్యం, పేలుడు పదార్థాలు కట్టడికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఏసిపి శ్రీనివాస్‌జీ అధికారులకు సూచించారు. 50వేల రూపాయల లోపు నగదు నిబంధనలకు లోబడి తీసుకువెళ్లవచ్చని, 50వేలు దాటితే సంబంధిత బ్యాంకు సాక్షాలతో ఋజువు చేసుకోవల్సి ఉంటుందని అధికారులకు సూచనలు చేసారు. చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలలో నిర్లక్ష్యం తగదని, సిబ్బంది మెలుకువతో సూక్ష్మదృష్టిని కేంద్రీకరించి, తనిఖీలు నిర్వహించవల్సి ఉంటుందని ఏసిపి శ్రీనివాస్‌జీ తనిఖీ అధికారులు నిగూఢమైన సూచనలు చేసారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో పర్కాల-హుజురాబాద్ రోడ్, పేంచికల్‌పేట-హన్మకొండ జిల్లాల సరిహద్దు, శంకరపట్నం-కరీంనగర్ సరిహద్దు, సైదాపూర్-సిద్దిపేట సరిహద్దులలో పోలీస్ యంత్రాంగం ఎన్నికల కోడ్ వచ్చిన క్షణం నుండి డేఘా కండ్లతో నిఘాను కట్టుదిట్టం చేసారు. రాజకీయ పార్టీలు, ప్రజలు, ప్రభుత్వ అధికార యంత్రాగానికి అన్ని విధాల ప్రశాంత వాతవరణం లో సహకరించాలని ఏసిపి శ్రీనివాస్‌జీ, ఆర్డివో రమేస్‌బాబులు విజ్ఞప్తి చేసారు. ఎఎస్సై రవీందర్‌రెడ్డి, ప్రభుత్వ శాఖల సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థుల ప్రతిభ

**- సిల్వరో జోన్ ఫౌండేషన్ అంతర్జాతీయ సైన్స్ ఒలంపియాడ్‌లో బంగారు పథకాలు కైవసం**



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు అంతర్జాతీయ సైన్స్ ఒలంపియాడ్‌లో పథకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు సైన్స్ చాలా కీలకమని, వారికి పలు పోటీ పరీక్షలలో జయకేతనం ఎగురవేయడానికై ఉపకరిస్తుందని అన్నారు. పాఠశాల స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను వివిధ స్థాయిలలో, సంస్థల వారు నిర్వహిస్తున్న పలు పోటీ పరీక్షలకు ఎంపిక చేయడం జరుగుతుందని అభిప్రాయపడుతు, ప్రతి ఒక్కరు అన్ని విధాలుగా అంశాలను సాధన చేసి పట్టు సాధించి ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ క్రమంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన సిల్వరోజోన్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ సైన్స్ ఒలంపియాడ్‌లో పాఠశాలకు చెందినటువంటి గడ్డం విహాన్ రెడ్డి 3వ తరగతి, కె.అమ్వాన్ రెడ్డి 5వ తరగతి, జి.అశ్రునయూ రెడ్డి 5వ తరగతి, సిద్విక్ నార్ల 6వ తరగతి, అమాన్ ఉల్లా భేగ్ మిర్జ 6వ తరగతి, టి.అమిత్విక్రమ్ 7వ తరగతి, పి.అన్షూల్ 7వ తరగతి, పి.అభినవ్ సహస్ర 8వ తరగతి, కె.తనీష్ రెడ్డి 8వ తరగతి, బి.ఆధ్యారెడ్డి 8వ తరగతి మొదలగువారు పథకాలు సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. విజేతలకు పుష్పగుచ్చాలతో అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

**- ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ ప్రభాతవార్త:** ఎలక్షన్ కమిషన్ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపధ్యంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల నేతలతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు జరిగేలా అందరు సహకరంచాలని పేర్కొన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం నడుచుకోవాలని, నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సభలు, సమావేశాల నిర్వహణకు 48 గంటల ముందు అనుమతి తీసుకోవాలని సూచించారు. సువిధ కింద ఆన్లైన్‌లో అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పత్రాలు అందిస్తామని, వారు ఓటు హక్కు వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఓటర్లను ప్రలోభ పెట్టే ఘటనలు దృష్టికి వస్తే సి విజల్ యాప్‌లో అప్పటికప్పుడే ఫోటోలు, వీడియోలు డౌన్లోడ్ చేసి పెట్టవచ్చని సూచించారు. వెంటనే అధికారులు చేరుకొని చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఎన్నికల నిబంధనలు, అనుమతులు, అభ్యర్థుల ఖర్చుల వివరాలు, రాజకీయ పార్టీల నేతలకు అధికారులు అవగాహన కల్పించారు. పలు అంశాలను వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్‌డిఓ కే.మహేశ్వర్, టౌన్ ఏసీపీ నరేందర్, రాజకీయ పార్టీల నేతలు మడుపు మోహన్, నాంపల్లి శ్రీనివాస్, అనిల్‌కుమార్, కళ్యాడపు ఆగయ్య, మిల్కూరి వాసుదేవ రెడ్డి, శివ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిదాయి-నాట్ జుదాయి 2024 సంబరాలు





**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణం రేకుర్తిలోని రాజశ్రీ గార్డెన్స్‌లో ఘనంగా అల్ఫోర్స్ మహిళా డిగ్రీ మరియు పి.జి కళాశాల ఫేర్‌వెల్ పార్టీ వేడుక సంబరాలు బిదాయి - నాట్ జుదాయి 2024 వేడుకలను కళాశాల కరెస్పాండెంట్ వి.రవీదర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ సంకశాల మల్లేష్ విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. తెలంగాణ పరిధిలో హైదారాబాద్‌లోని డిగ్రీ కళాశాలలకు ధీటుగా కరీంనగర్‌లోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ఉన్నత స్థాయి విద్యాబోధన పద్దతులను పాటిస్తూ వాటికి ధీటుగా రాణిస్తుందని పేర్కొన్నారు. వి.రవీంరద్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మీ నమ్మకం, ధైర్యం, ఓర్పు, కృషి కచ్చితంగా మిమ్మల్ని ముందుకు నడిపిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా అకడమిక్ సంవత్సరంలో వివిధ బహుళజాతి కంపెనీల్లో ప్లేస్‌మెంట్స్ సాధించిన విద్యార్థినులను సన్మానించారు. అనంతరం ముఖ్య అతిధిగా పాల్గొన్న శాతవాహన యూనివర్సిటీ వైష్ చాన్స్‌లర్ సంకశాల మల్లేష్‌ని వి.రవీందర్ రెడ్డి సన్మానించారు. సభా కార్యక్రమాల తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినీలు ఆటపాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారుల, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**వేములవాడ, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్య సిబ్బంది చిత్తశుద్ధితో, నిబద్ధతతో అప్రమత్తంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం వేములవాడ ఏరియా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ముందుగా చిన్న పిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదిలో ఆట వస్తువులు, సౌకర్యాలు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడి నుంచి నేరుగా ఓపి రిజిస్ట్రేషన్ కౌంటర్‌కు వెళ్లి అక్కడ ఎలా రిజిస్ట్రేషన్ చేస్తున్నారో చూశారు. ఆన్‌లైన్‌లోని వివరాలు నమోదు చేసే విధానాన్ని చూసి, రోగులతో మాట్లాడారు. గర్భిణులకు అందుతున్న సేవలు నెలవారి టార్గెట్‌లు, అచీవ్మెంట్‌లు, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, ప్రసవాల సంఖ్య, హాజరు, సెలవు వివరాలు వంటి తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒక గర్భిణీతో మాట్లాడి, ఆమె మెడికల్ రిపోర్ట్స్ పరిశీలించి, సేవలు ఎలాం అందుతున్నాయి అని వివరాలు కలెక్టర్ తెలుసుకున్నారు. గర్భిణులకు వ్యాయామం, ఆరోగ్య అవగాహన కల్పించే గదిని పరిశీలించి, మందులు పంపిణీ చేసే విధానాన్ని చూశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, డిఎంఅండ్‌హెచ్ఓ సుమన్ మోహన్ రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ మహేష్ రావు, వైద్యులు, సిబ్బంది తదితరులున్నారు.




## ఎన్నికల విధుల దృష్ట్యా కమిషనరేట్‌లో సోమవారం మాత్రమే ఫిర్యాదుల స్వీకరణ

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** శనివారం అధికారంగా లోకసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించబడిన విషయం విధితమే. కావున ఎన్నికల విధుల్లో పోలీసులు నిమగ్నమై ఉంటారని, కావున బాధితుల నుండి ఫిర్యాదుల స్వీకరణ కరీంనగర్ కమీషనరేట్ కంప్లైంట్ సెల్ నందు ప్రతి సోమవారం మాత్రమే స్వీకరించబడును అని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి ఈ నియమం అమలవుతుంది. ఇక ముందు కమీషనరేట్ కంప్లైంట్స్ సెల్ నందు ఫిర్యాదు చేయదలచిన బాధితులు నుండి ప్రతి సోమవారం మాత్రమే వారి ఫిర్యాదులు స్వీకరించబడునని, కావున ప్రజలు సహకరించాలని పోలీస్ కమీషనర్ కోరారు.

## అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా చట్టాలపై అవగాహన సదస్సు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ కే.వెంకటేశ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన ఏర్పరుచుకోవాలని, వినియోగదారుల రక్షణ చట్టం, సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, గృహ హింస నిరోధక చట్టం, మాదక ద్రవ్యాల నిరోధక చట్టం, మహిళలకు సంబంధించిన ఇతర చట్టాల గురించి అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగం కల్పిస్తున్న హక్కుల గురించి, చక్కగా చదువుకొని క్రమశిక్షణతో ఎంచుకున్న లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కళాశాలలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జీ కే.వెంకటేష్‌తో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, కళాశాల ప్రిన్సిపాల్ కే.సరితా, శిక్షణా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏడు రోజుల రీసెర్చ్ మెథడాలజీ కోర్స్ విశ్వవిద్యాలయంలో నిర్వహించడం అభినందనీయం

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** శాతవాహన విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మానేజ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెవెన్ డే రీసెర్చ్ మెథడాలజీ కోర్స్ ఫర్ పీహెచ్‌డీ స్టూడెంట్స్ అండ్ యంగ్ ఫాకల్టీ ఇన్ సోషల్ సైన్సస్ ఇన్ తెలంగాణ రీజియన్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి సంకశాల మల్లేష్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడు రోజుల రీసెర్చ్ మెథడాలజీ కోర్స్ విశ్వవిద్యాలయంలో నిర్వహించడం అభినందనీయమని, దానికి గాను డిపార్ట్మెంట్ ఆఫ్ బీజీనెస్ మానేజ్మెంట్‌కి అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేయటంలో విశ్వవిద్యాలయం ముందు వరుసలో ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హానరీరీ డైరెక్టర్ ఐసీఎస్ఎస్ఆర్ సదరన్ రీజియన్ బి.సుధాకర్ రెడ్డి, రిజిస్ట్రార్ వరప్రసాద్, యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ కామర్స్ అండ్ బీజీనెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.హరికాంత్, కార్యక్రమ కో-కోఆర్డినేటర్ డాక్టర్ ఈ.మనోహర్, చైర్పర్సన్ బోర్డు ఆఫ్ స్టడీస్ డిపార్ట్మెంట్ ఆఫ్ బీజీనెస్ మేనేజ్మెంట్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ శాతవాహన విశ్వావిద్యాలయం డాక్టర్ ఎస్.వి.శ్రీరంగప్రసాద్, డిపార్ట్మెంట్ అధ్యాపకులు డాక్టర్ ఎం.మనోజ్‌కుమార్, డాక్టర్ కృష్ణకుమార్, డాక్టర్ తిరుపతి, బి.నరేష్, డాక్టర్ పరశురాములు, పరిశోధక విద్యార్థులు ఆజీజ్, విజయానంద్, వివిధ విశ్వవిద్యాలయాల నుండి వచ్చిన పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు వర్ణ వెంకట్ రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ లు డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను సందర్శనలో భాగంగా సోమవారం మండలంలోని ఎలబాక గ్రామంలో దెబ్బతిన్న మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించారు. దెబ్బతిన్న ప్రాంతాల్లో సర్వే కార్యక్రమాలు చేపట్టాలని వారు అధికారులను కోరారు. గత సంవత్సరం నష్టపోయిన పంటలకు చెల్లించలేదని అన్నారు. నాటికి 70 శాతం రైతులు వ్యవసాయం జీవనాధారంగా ఉందన్నారు. వాటిని పరిరక్షించాలంటే ప్రస్తుతం నష్టపోయిన పంటలకు ఎకరాకు 50వేలు చెల్లించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరి కి ప్రకటించిన మద్దతు ధరను రబీ పంటకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మూదం బుచ్చయ్య, రొండ్ల ఐలయ్య, మడికొండ ఎల్లయ్య, మాడ తిరుపతి రెడ్డి, నూగిల శంకర్, పోలు రాజు, పూదరి శ్రీనివాస్, మూదం తిరుపతి, ఎల్లావేణి కుమార్, జెల్ల తిరుపతి, రొండ్ల జగ్గు లతో పాటు తదితరులు పాల్గొన్నారు



# మొదటి రోజు ప్రశాంతంగా జరిగిన పదో తరగతి పరీక్షలు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట ఉమ్మడి మండలంలో సోమవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు సోమవారం నిర్వహించిన తెలుగు పరీక్షకు ఉమ్మడి జమ్మికుంట మండలం నుండి 8 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 1107 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా ఇద్దరు విద్యార్థులు పరీక్షకు హాజరు కాకపోవడంతో మొత్తం 1105 మంది విద్యార్థులు పరీక్ష రాశారని, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని, మాస్ కాపీయింగ్ అవకాశం లేకుండా విద్యార్థులు చక్కగా క్రమశిక్షణతో పరీక్ష రాశారని ఆయన తెలిపారు. విద్యార్థులందరూ పరీక్షా సమయానికి అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకుని తమకు కేటాయించిన స్థానంలో కూర్చున్నారని, ఎక్కడ కూడా ఎవరికి ఎలాంటి ఇబ్బందులు జరగలేదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా పోలీస్ శాఖ తమ సిబ్బందిని అందుబాటులో ఉంచి రక్షణ కల్పించారని ఆయన తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన 300 మంది బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం కన్నూరు, వంగపల్లి, గూడూరు, కొత్తపల్లి గ్రామాల నుండి 300 మంది బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో సోమవారం చేశారు. కాంగ్రెస్ పార్టీలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు పుల్లూరు శ్రీనివాస్ రావు, మాజీ ఎంపిటిసి కొలిపాక సాంబయ్య, కొత్తపల్లి మాజీ సర్పంచ్ బండారు సంపత్, మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి బాబు, పాక చంద్రమౌళి, నేరెళ్ళ చంద్రమౌళి, నర్మెట్ట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పబ్బు రామచంద్రం, పాక రమేష్, కిన్నెర తిరుపతి, మామిడిశెట్టి ఇంద్రయ్య, గాలిబు శంకర్, గాజుల రమేష్, కుక్కల కుమారస్వామి, జక్కు రాజు, బండి రవి, చల్లకొండ రాజిరెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రణవ్ పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కో ఆర్డినేటర్ తవుటం రవీందర్, బాలసాని రమేష్ గౌడ్, దేశిని ఐలయ్య గౌడ్, చరణ్ పటేల్, పోడేటి బిక్షపతి, విష్ణుదాసు వంశీధర్ రావు, నాంపల్లి ప్రభాకర్, బొల్లం రాజిరెడ్డి, పోతిరెడ్డి ఓదెలు, బాలపూరి కనకరత్నం, నల్లాని సురేష్, అశోక్ రావు, కొండపాక మనీష్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిటియు మండల ప్రధాన కార్యదర్శిగా తోట వేణుగోపాల్ నియామకం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



తెలంగాణ టీచర్స్ యూనియన్ (టిటియు) జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శిగా జమ్మికుంట కు చెందిన తోట వేణుగోపాల్ ను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి, గంప చంద్రశేఖర్ లు సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మడిపల్లిలో ఎస్‌జిటి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న తోట వేణుగోపాల్ గత కొన్ని సంవత్సరాలుగా సంఘానికి చేస్తున్న సేవలని గుర్తించి ఈ పదవిని ఇవ్వడం జరిగిందన్నారు. వేణుగోపాల్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# దారు సలాం మసీద్ కు పెద్ద ఎల్ఈడీ లైట్ అందజేసిన కౌన్సిలర్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని దారు సలాం మజీద్ కు జమ్మికుంట మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ పెద్ద ఎల్ఈడీ లైట్ అందజేశారు. దారు సలాం మసీద్ పెద్దలు మసీదు ముందు చీకటి గా ఉందని నా దృష్టికి తీసుకురాగానే వెంటనే సోమవారం సాయంత్రం వారికి ఎల్ఈడీ లైట్ పెద్దది ఇవ్వడం జరిగిందని తెలిపారు. సమస్యపై వెంటనే స్పందించి దారు సలాం మసీద్ కు పెద్ద ఎల్ఈడీ లైట్ అందజేసిన కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ కు మసీద్ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.



హుజూరాబాద్ వార్త

# కమలాపూర్ లో పటిష్ట భద్రత మధ్య పది పరీక్షలు

కమలాపూర్, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా కమలాపూర్ మండలంలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు ప్రారంభం కాగా గత సంవత్సరం 10వ తరగతి హిందీ పేపర్ లీకైన పరీక్ష కేంద్రం కమలాపూర్ బాయ్స్ హైస్కూల్ లో పకడ్బందీగా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ రాజ మల్లయ్య అన్నారు. కమలాపూర్ మండల వ్యాప్తంగా 13 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఎంజెపి గర్ల్స్ 01, ఎంజెపి బాయ్స్ 01, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల 01, తెలంగాణ మోడల్ స్కూల్ 01, ప్రైవేట్ హైస్కూల్స్ 05, మొత్తం 22 హైస్కూల్స్ ఉండగా ఈ పాఠశాలల నుండి 614 మంది విద్యార్థులు తెలుగు మీడియంలో పరీక్షలు రాస్తున్నారు. 609 మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష రాస్తున్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాను నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్

వీణవంక, ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీతో పాటు నా మీద ఉన్న విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ ఒడితల ప్రణవ్ అన్నారు. సోమవారం వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు సుకాసి యాదగిరి ఆధ్వర్యంలో చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాల నుండి బిఆర్ఎస్, బిజెపి పార్టీలతో పాటు వివిధ పార్టీల నుండి 60 మంది కులసంఘాల నాయకులు చేరేందుకు రాగా నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు పార్టీ పరంగా ఎలాంటి ఇబ్బందులెదురైనా అండగా ఉంటానని, గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను నా దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కార్యకర్తలంతా పోటి పడి ఆయా గ్రామాల్లో మెజార్టీ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నేతలు కొమ్మిడి రాకేష్ రెడ్డి, ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ నల్ల కొండాల్ రెడ్డి, మాదాసు సునీల్, నాయకులు వెంకన్న, మ్యాక వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ నియోజక వర్గ ప్రజలు చల్లంగా ఉండేలా దీవించాలి

### శ్రీ మల్లికార్జున స్వామిని వేడుకున్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గ ప్రజలు చల్లంగా ఉండేలా దీవించాలని శ్రీ మల్లికార్జున స్వామివారిని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేడుకున్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మ మేడలమ్మ కల్యాణ మహోత్సవం సోమవారం కన్నుల పండుగగా జరిగింది. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని శ్రీ మల్లికార్జున స్వామి కేతమ్మ మేడలమ్మ కల్యాణ మహోత్సవం తిలకించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. వేములవాడ నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని, వేములవాడ నియోజక వర్గంను అభివృద్ధి చేసేందుకు మరింత శక్తిని ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న యాదవులందరికీ శుభాకాంక్షలు తెలటిపారు. ఇలాంటి సంప్రదాయ పండుగలు చేయడం మూలంగా భక్తి భావం పెంపొందుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను యాదవ సంఘం నాయకులు లంబ ఎల్లయ్య, బుర్రవేణి ఎల్లయ్యలు ఘనంగా సన్మానించారు. అనంతరం రాచర్ల గొల్లపల్లి, ఎల్లారెడ్డిపేట మధ్య కొత్తగా నిర్మాణం చేసిన దుర్గమ్మ ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అందె బాలయ్య, బాబయ్య, ఎల్లయ్య, కుల సంఘం పెద్ద మనుషులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను సన్మానించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, నాయకులు కొమిరిశెట్టి తిరుపతి, చేపూరి రాజేశం, కొండాపురం శ్రీనివాస్ రెడ్డి, గోగురు శ్రీనివాస్ రెడ్డి, పందిర్ల సుధాకర్, కిష్టారెడ్డి, లక్ష్మణ్, బండారి బాల్ రెడ్డి, రాంరెడ్డి, చెన్ని బాబు తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## మైనారిటీ గురుకులాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు

### గడువు మార్చి 31 వరకు పొడగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మైనారిటీ గురుకులాల పాఠశాల, కళాశాలల్లో ప్రవేశాల కోసం మార్చి 31 వరకు గడువు పొడగించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని జిల్లామైనారిటీ సంక్షేమాధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ సోమవారం ఒక ప్రకటనలో తెలటిపారు. మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలపై ఇతర వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి, జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి, పాఠశాలలు, లేదా కళాశాలల ప్రిన్సిపాల్ పెద్దపల్లి గర్ల్స్ స్కూల్ 7331170848, కాలేజీ 9603313883, రామగుండం బాలుర స్కూల్ 7331170845, కాలేజీ 9948978628, మంథని గర్ల్స్ స్కూల్ 7995057944, కాలేజీ 8096286629 నందు సంప్రదించాలనిమొహమ్మద్‌మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలి

### – తహశీల్దార్ శ్రీనివాస్



చందుర్తి, ప్రభాతవార్త.

ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలని చందుర్తి తహశీల్దార్ సిహెచ్.శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు తప్పకుండా ఎన్నికల కోడ్‌ను పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ రాతలను, ఫ్లెక్సీలను తొలగించారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినచో చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల నియమావళిని పాటిస్తూ అధికారులకు సహకరించాలని అన్నారు. గ్రామాల్లో రెవెన్యూ బృందం పర్యటిస్తుందని అన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

స్వశక్తి మహిళా సంఘాల మహిళలు ప్రభుత్వ పథకాలు ఇంటింటికి అర్హులైన వారందరికీ అందేలా కృషి చేయాలని 42వ డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్‌కుమార్ అన్నారు. 42వ డివిజన్ పరిధిలోని మేరు భవన్‌లో తిరుమలవాడ సమైక్య సంఘాల మీటింగ్ సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్వశక్తి సంఘాలకు అనేక రకాల నూతన పథకాలను ప్రవేశ పెట్టిందని అన్నారు. అనంతరం తిరుమలవాడ సమైక్య సంఘం నూతన అధ్యక్షురాలుగా హేమలత గౌడ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ధరణి స్వరూప, ఆర్‌పి శ్రీకళ, గ్రూప్ సభ్యులు కల్పన, రమ్య, స్వప్న, రాజేశ్వరీ, జ్యోతి, సౌజన్య, మంజూల, శారద, మీనాక్షి, అంజలి తదితరులున్నారు.



## నేడు నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

నేడు ఉదయం 10 నుంచి 11.30గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించి, శాస్త్రవేత్తలు, రైతుల సందేహాలను నివృత్తి చేస్తారని, ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని మూడు రైతు వేదికలలో ప్రదర్శించే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు వీక్షించి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఆది రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి.గోపి పాల్గొంటారని, రైతులంతా తమ, తమ రైతు వేదికల నుంచి ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

### ఇంటర్, డిగ్రీ కోర్సులలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మహాత్మ జ్యోతి బా పూలే తెలంగాణ బిసి సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు నిర్వహించే ఆర్‌జెసి-సెట్, బిసి, ఎస్సీ, గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష ఆర్‌డిసి సెట్‌కు ఏప్రిల్ 12లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ బిసి గురుకుల విద్యా సంస్థల ఉమ్మడి కరీంనగర్ ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.గౌతమ్ కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలటిపారు. డిగ్రీ కోర్సులు, ఇతర వివరాలకు దరఖాస్తు చేయడానికి వెబ్‌సైట్‌ను సందర్శించాలని, ఆసక్తి గల విద్యార్థులు రెండు వందల రూపాయలు దరఖాస్తు రుసుము చెల్లించి ఏప్రిల్ 12లోపు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 28న నిర్వహించబడుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగరేణి కార్మికులను చైతన్య పరచడమే సిఐటియు లక్ష్యం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికులను చైతన్య పరచడమే సిఐటియు లక్ష్యమని యూనియన్ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహ రావు అన్నారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆర్జీ 1 ఏరియా బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో రామగుండం రీజియన్‌లోని సింగరేణి కార్మికులకు ఆన్‌లైన్ సేవలు అందించడానికి, కార్మికులు విధి నిర్వహనలో పొరపాట్లు జరిగితే యాజమాన్యం కక్ష సాధింపు చర్యలకు దిగినప్పుడు, లెటర్స్ ద్వారా సమాధానం చెప్పేందుకు, గోదావరిఖని సిఐటియు ఆఫీస్‌లో కంప్యూటర్‌ను వారు సోమవారం ప్రారంభించారు. రామగుండం రీజియన్‌లోని గోదావరిఖని కేంద్రంగా ప్రారంభించిన కంప్యూటర్ ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్జీ 1 కార్యదర్శి మెండే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆసరి మహేష్, సిహెచ్.వేణుగోపాల్ రెడ్డి, తోట నరహరి రావు, సానం రవి, నంది నారాయణ, కారం సత్తయ్య, పి.శ్రీనివాస్, బీమా నాయక్, రాజేంద్ర ప్రసాద్, సుమన్ కుమార్, 30 మంది కార్యకర్తలున్నారు.



## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### – గోదావరిఖని టూటౌన్ సిఐ బి.రవీందర్



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రామగుండం కమిషనరేట్ గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీర్లపల్లి గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గోదావరిఖని టూటౌన్ సిఐ బి.రవీందర్ తెలిపారు. మంగళవారం గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు వీర్లపల్లి గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం ఉదయం 10గంటల నుంచి ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభమవుతుందని, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆర్తో, కళ్ళు, చెవి, ముక్కు, గొంతు, డెంటల్, జనరల్ ఫిజిషియన్ రుగ్మతలకు సంబంధించిన స్పెషాలిటీ డాక్టర్ వీర్లపల్లికి వచ్చి ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందిస్తారని తెలిపారు. శిబిరంలో రాండమ్ బ్లడ్ షుగర్, బిపి, బ్లడ్ గ్రూపింగ్, ఉచితంగా పరీక్షలు చేస్తారని అన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. గోదావరి బ్రిడ్జీ వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామని, ప్రజలను ప్రలోభాలకు గురి చేసే వస్తువులను సీజ్ చేయడం జరుగుతుందని, ఒక వ్యక్తి 50వేలకు మించి నగదును తీసుకు వెళ్లరాదని అన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, చట్ట వ్యతిరేక కార్యలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.

## ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్ట్ ఏర్పాటు




ముస్తాబాద్, ప్రభాతవార్త.

రాజన్న సిరిసిల్ల జిల్లా సరిహద్దు ముస్తాబాద్ మండలం వెంకట్రావ్‌పల్లి గ్రామం వద్ద రహదారిపై ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేస్తున్న చెక్‌పోస్టుల్లో భాగంగా ముస్తాబాద్ మండలం వెంకట్రావ్‌పల్లి గ్రామం వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ముస్తాబాద్ తహశీల్దార్ ఆర్.సురేష్ తెలిపారు. సోమవారం చెక్ పోస్ట్ వద్ద తహశీల్దార్ ఆర్.సురేష్ పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా డబ్బు, మద్యం, ఇతరత్రా తరలింపును అరికట్టేందుకు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ చెక్ పోస్టు వద్ద నిత్యం పోలీసులచే వాహనాల తనిఖీ జరుగుతుందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తహశీల్దార్ వెంట ఆర్ఐ రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

### బ్యాంకింగ్ ఉచిత శిక్షణ ఉద్యోగ కల్పనకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్‌లో 2 నెలల నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు పెద్దపల్లి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్‌ను మార్చి 31న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహిస్తారని, అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5లక్షల లోపు ఉండాలటని, ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా 30 మంది అభ్యర్థులను ఎంపిక చేసి, ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని, మరింత సమాచారం కోసం 040-29303130లో సంప్రదించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ అమరవీరుడు రాజేష్‌గౌడ్-బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్

### చెంజర్లలో ఘనంగా రాజేష్‌గౌడ్ వర్థంతి వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

ప్రత్యేక తెలంగాణ ఉధ్యమంలో అమరుడైన సుధగోని రాజేష్‌గౌడ్‌ను రాష్ట్ర ప్రజలు మరువలేరని బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని చెంజర్ల గ్రామానికి చెందిన తెలంగాణ పోరాటం సమయంలో అమరుడైన సుధగోని రాజేష్‌గౌడ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిది :గా బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామ కృష్ణారావు పాల్గొని రాజేష్‌గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉధ్యమ సమయంలో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటుచేసి మిలేనియం మార్చ్‌లో పోలీసులను ఎదిరించిన ఉధ్యమకారులను అప్పటి ప్రభుత్వం జైళ్లలో నిర్భందించి కఠినంగా శిక్షించిన సందర్భంలో సుధగోని రాజేష్‌గౌడ్ అమరడుయ్యాడు. అమరడైన సుధగోని రాజేష్‌గౌడ్ కుటుంబానికి బిఆర్‌ఎస్ పార్టీ ఎప్పిటికీ అండగా ఉంటుందని జివిఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మాజీ గ్రామ సర్పంచ్ బోళ్ల వేణు, బిఆర్‌ఎస్ నాయకులు గడ్డి గణేష్, శ్యామంతుల శ్రీనివాస్, ఆడెపు రమేష్, పడాల శంకరయ్య, నెల్లి శంకర్, ఎండి గౌస్, కుమార్ గ్రామస్థులు ఉన్నారు.

### గౌడ సంఘం ఆధ్వర్యంలో రాజేష్‌గౌడ్ వర్థంతి వేడుకలు

-మండల పరిధిలోని చెంజర్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉధ్యమంలో అమరుడైన సుధాగోని రాజేష్‌గౌడ్ వర్ధంతి వేడుకలను సోమవారం జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో



ఘనంగా నిర్వహించారు. ముందుగా సుధాగోని రాజేష్‌గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు నిర్మలకుమారస్వామి, రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం మల్యాల రాములుగౌడ్, జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతిగౌడ్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు రావుల శ్రీనివాస్‌గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ గోపగోని నవీన్‌గౌడ్, నాయకులు తాళ్లపల్లి కిరణ్‌గౌడ్, పడల శంకరయ్య, సింగం నరసయ్యగౌడ్, రాజేష్‌గౌడ్ కుటుంబ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు దేవాలయం ముస్తాబు

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని వెల్ది గ్రామంలో చెన్నకేశస్వామి, ఈశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం నుండి మూడురోజులపాటు వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ చల్లూరి విశ్వనాథచారి, కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. చెన్నకేశస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవాలయంలో ముందుగా ప్రత్యేక పూజలు చేపట్టి మంగళవారం విశ్వకేశవ ఆరాధన, వాసుదేవ పుణ్యాహం, బ్రహ్మకళస్థాపన, ప్రత్యేక పూజలు, బుధవారం హోమం, అభిషేకం, చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం, భక్తులకు అన్నదాన కార్యక్రమం, గురువారం చెన్నకేశ వస్వామి రథోత్సవం, బలిహారం, పూర్ణ హుతి, కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగియ నున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు దేవాలయం ఆవరణమంతా రంగురంగుల పువ్వులతో ఆలయకమిటీ ఆధ్వర్యంలో అందంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్న భక్తుల సౌకర్యం కోసం త్రాగునీరు, అన్నదానం, నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామంలోని పూరాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీచెన్నకేశవ స్వామి, ఈశ్వరస్వామి దేవాలయం ఒకే మండపంలో ఉండడం అరుదు అని, సంతానం లేని దంపతులు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపడితే సంతానం కలుగు తుందని భక్తుల నమ్మకం. చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ విశ్వనాథచారి ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

పదవ తరగత పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి.గొల్లపల్లి మండల కేంద్రంలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా మొదటి రోజు పరీక్షకు విద్యార్థులు ఉదయం 8.30 గంటలకు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకున్నారు. విద్యార్థిని,విద్యార్థులను పరీక్షల నిర్వహణ సిబ్బంది తనిఖీలు చేసి పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.రెండు పరీక్షా కేంద్రాలు కలిపి 408 మంది విద్యార్థులకు గాను అందరూ పరీక్ష రాశారు.అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో పెట్టారు.పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత చర్యలు తీసుకున్నారు.అదే విధంగా విద్యార్థులకు అత్యవసర ప్రాథమిక వైద్య సదుపాయాలను కూడా సమకూర్చారు.

# పోషణ పక్షంలో గృహ సందర్శన



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

పోషణ పక్షంలో భాగంగా గర్భిణీ ఇంటికి వెళ్లి గర్భం ధరించిన నాటి నుండి బాబు 21 నెలల పిల్లల వరకు పాటించాల్సిన ఆహార పదార్థాలు గురించి తల్లులకు అవగాహన కల్పించిన అంగన్వాడీ సూపర్వైజర్ మమత అంగన్వాడీ కేంద్రంలో అందించే బాలామృతం పిల్లలకు అందించాలని పిల్లల ఆరోగ్యం ఆహారపు అలవాట్ల పట్ల జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఉమ,ఆయా హంసలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఖేల్ ఔర్ పడో కార్యక్రమం

**భీమారం,ప్రభాతవార్త :**



పోషణ పక్షత్సవాలలో భాగంగా భీమారం సెక్టార్‌లోని మండల కేంద్రంతో పాటు మన్నెగూడెం, రాజ లింగంపేట్,గోవిందరం, రంగ పూర్, మోత్కురావుపేట గ్రామాల లో ఖేల్ ఔర్ పడో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా పిల్లలకు ఆట పాటలతో విద్యను అందించడం జరుగుతుందని పేరెంట్స్‌కు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ బాలే భాగ్యలక్ష్మి,తాజా మాజీ సర్పంచ్ చెక్కపల్లి అరుణ,అంగన్వాడీలు శ్యామల,మంజుల, స్వరూప, ఎఎన్ఎం సుశీల,ఆశ వర్కర్ సంధ్య,పిల్లతల్లులు, పిల్లలు పాల్గొన్నారు.వివిధ గ్రామాల్లో అంగన్వాడీ టీచర్స్,ఆయాలు,పిల్లల తల్లులు,తండ్రులు,పిల్లలు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాల సమర్పణ

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 20వ తేదీ నుంచి ప్రారంభమయ్యే వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా 23వ తేదీ శనివారం జరిగే స్వామివారి కల్యాణానికి హైదరాబాద్‌కు చెందిన కాసర్ల సురేఖ రాజేశ్వర్ రెడ్డి దంపతులు స్వామివారికి సోమవారం ఆలయంలో పట్టు వస్త్రాలను సమర్పించారు. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి సురేఖ రాజేశ్వర్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యులు, ఆలయ చైర్మన్ గడ్డం లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం కరుణాకర్ రెడ్డి, నాయకులు ఏనుగుల లచ్చిరెడ్డి, చింతపల్లి మునీందర్ రెడ్డి, గంప పవన్, నన్నపు రాజు, గౌతమ్ రాజు, దామోదర్ రెడ్డి తదితరులున్నారు.

# చొప్పదండి వార్త



## విద్యా, సామాజిక విలువలు పెంపొందించేందుకు కృషి

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురుకి పత్రాలు అందజేత

**మానకొండూర్, ప్రభాతవార్త :**



కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ఊటూర్ గ్రామానికి చెందిన దాసరి అంజయ్య(పాత్రికేయులు), ప్రశాంత్, దాసరి కళ్యాణ్, ఒకు కుటుంబంకు చెందిన ముగ్గురు తండ్రి కొడుకు, కూతురులకు ఒకేసారి పబ్లిక్ ఎపెక్ట్ స్పీకర్లు, మోటివేషన్ ట్రైనర్లు కావడంతో గ్రామానికి గర్వకారణమని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30రోజుల శిక్షణను దాసరి అంజయ్య, దాసరి ప్రశాంత్, దాసరి కళ్యాణి పూర్తిచేసుకొన్నారు. హైదరాబాద్‌లోని మినర్వా హోటల్లో ఇంపాక్ట్ ఫౌండేషన్ నిర్వహించిన సర్టిఫైడ్ సర్టిఫెకెట్స్‌ను ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంప నాగేశ్వర్‌రావు, ఈడీ ఆర్కే మధవి చేతులమీదుగా అందుకున్నారు. అనంతరం ముగ్గురిని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా దాసరి అంజయ్య మాట్లాడుతూ నాకొడుకు, నాకూతురు నాతోపాటు ఒకేసారి ట్రైనర్స్ కావడం నాకు ఎంతో గర్వకారణం, వ్యక్తిత్వ వికాస నిపుణులుగా విద్యార్థులు, యువతలో సామాజిక, విద్యా విలువలను పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విస్తృతమైన అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులు మరింత సన్మార్గంలో నడిచేలా తమవంతుగా చైతన్య పరుస్తామని తెలిపారు.

## పది పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డీజీవో

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పోచంపల్లి మోడల్ స్కూల్, కొండపలకల ప్రభుత్వ హైస్కూల్, మానకొండూర్ బాలుర ప్రభుత్వ హైస్కూల్‌లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా విద్యాధికారి జనార్థన్‌రావు సోమవారం తనిఖీ చేపట్టారు. మండలంలోని మూడు పరీక్ష కేంద్రాలలో 464మంది విద్యార్థులకు గాను అందరు పరీక్షలకు హాజరైనట్లు మధుసూదనచారి తెలిపారు.

## సీతారాంపూర్ అంగన్‌వాడీలో ఉడకని అన్నం, పిల్లలకు విరేచనాలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త**



చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు సరిగా ఉడకని అన్నం వండి పెడుతున్నారని పైగా ఆయా వంట చేయాల్సి ఉండగా టీచర్ వంట చేయడం వలన అన్నం సరిగా ఉడకడం లేదని అట్టి అన్నాన్ని తమ పిల్లలు తినడం వలన జీర్ణం కాకపోవడం వెరసి విరేచనాలు అవుతున్నాయని ప్రభాతవార్తతో పిల్లల తల్లులు సోమవారం రోజున ఆరోపించారు. ఇట్టి విషయంపై అన్నం ఎందుకు వండడం లేదని సంబంధిత ఆయాను ప్రభాతవార్త వివరణ కోరగా తనను అంగన్‌వాడీ టీచర్ కొట్టిందని, పైగా వంట సామాగ్రికి సంబంధించిన తాళం చెవి కూడా తనకు ఇవ్వడం లేదని, వంట కూడా తనే చేస్తుందని ఆయా వాపోయింది. ఎందుకు ఇలా ఉడకని అన్నం పిల్లలకు పెడుతున్నారని పిల్లల తల్లులు టీచర్‌ను ప్రశ్నించగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు వారు తెలిపారు. నాణ్యమైన భోజనం పిల్లలకు పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తల్లులు, తనను ఆకారణంగా టీచర్ కొట్టారని ఆయా సైతం ఆరోపిస్తూ సదరు అంగన్‌వాడీ టీచర్‌పై వెంటనే శాఖాపర చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. మీ ఇద్దరి ప్రవర్తన మార్చుకోని పక్షంలో మా పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి పంపించబోమని పిల్లల తల్లులు అంటున్నారు.

# గుడి చెరువు పనుల్లో వేగం పెంచాలి



**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**వేములవాడ, ప్రభాతవార్త**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గుడి చెరువు అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని అధికారులను కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గుడి చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ చెరువులో టూరిజం శాఖ ఆధ్వర్యంలో బండ్ పార్క్‌లో కొనసాగుతున్న నిర్మాణాలను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పి.గౌతమితో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్, ఇతర నిర్మాణాల మ్యాప్‌లను పరిశీలిస్తూ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. నటరాజ విగ్రహాన్ని ఆలయ అర్చకుల సలహాలు, సూచనలు తీసుకొని, సంప్రదాయ బద్ధంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. మొక్కలు ఎక్కువ సంఖ్యలో నాటాలని, పిల్లలు ఆడుకునే స్థలం, నడిచే స్థలం విషయంలో అధికారులకు పలు సూచనలు చేశారు. నూతన టెక్నాలజీకి అనుగుణంగా ఉండే ఆడుకునే వస్తువులను తీసుకోవాలటని, పిల్లలకు ఇబ్బంది కాకుండా చూసుకోవాలని సూచించారు.

అక్కడి నుంచి తిప్పాపూర్ బస్టాండ్ సమీపంలోని మున్సిపల్ బండ్ పార్క్‌ను కలెక్టర్, అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, టూరిజం డిఈ విద్యా సాగర్, జెఈ జీవన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, అర్బన్ తహశీల్దార్ మహేష్ కుమార్, ఆలయ ఈవో రాజేష్, డిటిసిపిఓ అన్సారీ తదితరులున్నారు.

## ఆన్‌లైన్ చేయకపోవడంతో సబ్సిడీ కోల్పోయిన లబ్ధిదారులు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తులను రామగుండం కార్పొరేషన్‌లో ఆన్‌లైన్ చేయకపోవడం వల్ల లబ్ధిదారులు కరెంట్, గ్యాస్ సబ్సిడీ కోల్పోయారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆరోపించారు. పేద ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి నెలలో లబ్ధిదారుల నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులు తీసుకుందని, కాని రామగుండం కార్పొరేషన్‌లో దరఖాస్తులను సరిగా ఆన్‌లైన్ చేయకపోవడం వల్ల లబ్ధిదారులు ప్రభుత్వ



సబ్సిడీలను కోల్పోయారని ఆయన ఆరోపించారు. కార్పొరేషన్ నిర్లక్ష్యం వల్ల లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తులు కార్పొరేషన్ కార్యాలయంకు వచ్చి అందజేయడం వల్ల జిరాక్స్, రవాణా ఖర్చులు భరిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజా పాలన కాదని, ఈ ప్రభుత్వానికి ప్రజలంటే నిర్లక్ష్యమని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్పొరేషన్‌లో దరఖాస్తులను ఆన్‌లైన్ చేయకుండా నిర్లక్ష్యం చేసిన దానిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# పుట్టెడు దుఃఖంలో... పది పరీక్షకు...

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.**

అల్లారు ముద్దుగా పెంచి, పోషించిన తండ్రి తిరిగి రాని లోకాలకు వెళ్లి దూరమయ్యాడనే పుట్టెడు దుఃఖంలో ఉన్న కొడుకు ఆ దుఃఖాన్ని దిగమింగుకుంటూ పది పరీక్షకు హాజరయ్యాడు. ఈ విషాదకర ఘటన ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లి గ్రామంలో కనిపించింది. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లికి చెందిన పుట్టి శ్రావణ్ పదవ తరగతి పరీక్షలు రాస్తున్నాడు. అయితే పరీక్ష రోజే తండ్రి పుట్టి రవి (45) అనారోగ్యంతో కన్నుమూశాడు. ఇంట్లో తండ్రి మృతదేహం ఉండగానే, తప్పని సరి పరిస్థితుల్లో పరీక్ష రాస్తున్నాడు. పరీక్ష కేంద్రంలో పుట్టి శ్రావణ్ తండ్రి చనిపోయిన బాధ ఓ వైపు... పరీక్ష మరో వైపు ఎటూ తేల్చుకోలేక పోయిన సందర్భంలో బంధువులు ధైర్యంచెప్పి పరీక్షకు పంపారు. ఆ బాధను దిగమింగుకుంటూ అతను పరీక్ష రాశాడు. మృతుడికకి భార్య రేణుక, కుమార్ శ్రావణ్, సాజిత్‌లు ఉన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని కడు నిరుపేద కుటుంబం వారిది. రవికి అంత్యక్రియలు నిర్వహించడానికి ఆ నిరుపేద కుటుంబం వద్ద డబ్బు లేకపోవడంతో ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆ కుటుంబానికి బాసటగా రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన చల్ల మహేందర్ రెడ్డి నిలిచి కొంత ఆర్థిక సహాయం అందించాడు. దాతలు ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలనుకునే వారు



9553894260 సెల్ నెంబర్‌కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు. పరీక్ష ముగిసిన వెంటనే వెళ్లి తండ్రి అంత్యక్రియల్లో శ్రావణ్ పాల్గొన్న దృశ్యం హృదయాలను కలిచివేసింది.

## అక్రమ నిర్మాణంపై పోలీసులకు ఫిర్యాదు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

ముస్తాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణం చేపడుతున్న ముగ్గురిపై ముస్తాబాద్ పోలీసులకు పంచాయతీ కార్యదర్శి సోమవారం ఫిర్యాదు చేశారు. ముస్తాబాద్ గ్రామంలోని మద్దికుంటకు వెళ్లే రోడ్డులో మిర్యాల్‌కర్ నవీన్, మిర్యాల్‌కర్ శ్రీనివాస్ అనే ఇద్దరు అన్నదమ్ములు గ్రామ పంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని, నిర్మాణం నిబంధనల ప్రకారం చేపట్టాలని ఎన్నిసార్లు చెప్పిన వారు పట్టించుకోవడం లేదని, ఈ విషయమై తాను, తన సిబ్బందితో కలిసి వెళ్లి స్వయంగా వెళ్లి నిబంధనల ప్రకారం చేపట్టాలని చెప్పిన, అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని, ఈ విషయంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక




అధికారి, తహశీల్దార్ కూడా స్వయంగా వారి ఇంటి వద్దకు వెళ్లి చెప్పిన వినిపించుకోవడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేపడుతున్న మిర్యాల్‌కర్ శ్రీనివాస్, మిర్యాల్‌కర్ నవీన్, అదేవిధంగా మేస్త్రీ ముచ్చార్ల నర్సింహులుపై చర్యలు తీసుకోవాలని ముస్తాబాద్ పోలీసులకు పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేశారు.


## కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల పర్వం

### వేములవాడ పట్టణ సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మి రాజం కాంగ్రెస్‌లో చేరిక

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్‌లో వివిధ పార్టీల నుంచి చేరిక పర్వం కొనసాగుతుంది. సోమవారం వేములవాడ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, వేములవాడ పట్టణ సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మి రాజం దంపతులు కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో చేరారు. వారికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పారేత్తు కండువా కప్పి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ఆరు



గ్యారెంటీలు అమలు చేస్తుందని, పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే న్యాయం జరుగుతుందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

# వేములవాడ వార్త

**వేములవాడ, కోనారావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, వేములవాడ రూరల్**

## రాజన్న క్షేత్రాన్ని దర్శించుకున్న ఐజి రంగనాథ్ దంపతులు



**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రాన్ని ఐజి రంగనాథ్ దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ఐజి రంగనాథ్ ఆలయంలోకి రాగానే అర్చకులు స్వస్తి స్వాగతం పలికారు. ఆలయంలో ప్రధాన మొక్కు బడి అయిన కోడె మొక్కులను ఐజి రంగనాథ్ చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఆశీర్వచన మండపంలో ఆర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేష్, డీఎస్పీ నాగేంద్ర చారి, టౌన్ సిఐ కరుణాకర్, రూరల్ శ్రీనివాస్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, పవన్ తదితరులున్నారు.

## వేములవాడ అర్బన్ వైస్ ఎంపిపి కాంగ్రెస్ కైవసం



**వేములవాడ, ప్రభాతవార్త:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ వైస్ ఎంపిపిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వనపర్తి దేవరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్ సమక్షంలో వైస్ ఎంపిపి ఎన్నిక జరిగింది. వేములవాడ అర్బన్ వైఎస్ ఎంపిపి బిఆర్ఎస్‌కు చెందిన ఆర్సీ రావు రాజీనామాతో ఆ స్థానం ఖాళీ కాగా, వైస్ ఎంపిపి పదవీకి మెజారిటీ సభ్యుల ఆమోదంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన దేవరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాజేశ్వర్ వేములవాడ అర్బన్ వైస్ ఎంపిపిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వనపర్తి దేవరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

## అమ్మపరివార్‌లో అన్నదానం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ నక్ ప్రసాద్ రాష్ట్ర మినిమం వేజేస్ అడ్వైజరీ బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా జిడికె 1వ ఇంక్లయిన్ నాయకులు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక అమ్మపరివార్ ఆశ్రమంలో



అన్నదానం నిర్వహించారు. చైర్మన్‌గా పదవీ అప్పగించినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, కోల్‌బెల్ట్ వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ సదానందం, ఎట్టం కృష్ణ, పోచయ్య, నీరటి సాగర్, మండ రమేష్, లగిశెట్టి ఆంజనేయులు తదితరులున్నారు.




మంథని, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి

## మంత్రి శ్రీధర్‌బాబు అండదండలతో మంథని మున్సిపాలిటిని అభివృద్ధి చేస్తాం

### మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ రమ సురేష్‌రెడ్డి



మంథని - ప్రభాతవార్త

మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహాయ సహాకారాలతో మంథని మున్సిపాలిటిని అన్నిరంగాల్లో అభివృద్ధి పరుస్తామని నూతనంగా ఎన్నికైన మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం ఆమె మున్సిపల్ కార్యాలయం ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. మంథని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా తనకు అవకాశం కల్పించిన మంత్రి శ్రీధర్‌బాబుకు తాను రుణపడి ఉంటానని తమ కుటుంబం మంత్రి శ్రీధర్‌బాబు కుటుంబానికి అవినాభావ సంబంధం ఉందని ఆమె అన్నారు. మంథని మున్సిపల్‌లో గత నాలుగు సంవత్సరాలుగా ఏలాంటి అభివృద్ధి పనులు జరుగలేదని కేవలం గత చైర్‌పర్సన్‌కు అనుకూలంగా ఉన్న కొంతమంది కాంట్రాక్టర్లకు మాత్రమే పనులు ఇచ్చి కమీషన్లు తీసుకు న్నారని మున్సిపల్‌కౌన్సిలర్లను ఏనాడు గౌరవించలేదని ప్రతిపక్ష కౌన్సిలర్లకు విలువ ఇవ్వలేదని ఆమె అన్నారు. ప్రస్తుతం తాము అందరిని కలుపుకొని ముందుకు సాగుతామన్నారు. రానున్న రోజుల్లో ప్రతివార్డులో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా విని వాటిని మంత్రి శ్రీధర్‌బాబు సహాకారంతో పరిష్కారం చేస్తామన్నారు. ముఖ్యంగా పట్టణంలోని ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య విషయంలో శాశ్వత పరిష్కారం చేపట్టే ప్రణాళికను తయారు చేస్తామన్నారు. నాలుగు సంవత్సరాల్లో మున్సిపాలిటి పరిధిలో జరిగిన అభివృద్ధి పనులపైన నిదుల ఖర్చుల విషయంలో సమీక్ష చేయనున్నట్లు ఆమె తెలిపారు. కౌన్సిలర్లందరిని కలుపుకుని పోతూ సమిష్టిగా మున్సిపాలిటిని అభివృద్ధి పరుస్తానని ఆమె అన్నారు. తన ఎన్నికకు సహాకరించిన మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబుతో పాటు కాంగ్రెస్ నాయకులు అదేవిధంగా అవిశ్వాస తీర్మాణం నుండి మున్సిపల్ ఎన్నిక వరకు ముందుండి నడిపించిన నాయకునికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ సీపతి బానయ్య, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పెండ్రు సురేష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, ముస్కుల లోకేందర్‌రెడ్డి, సంతోష్‌కుమార్, నూకల బానయ్య,శ్రీరంభట్ల సంతోషిణీ శ్రీనివాస్, కుడుదుల వెంకన్న, మాచిడి రవితేజగౌడ్, ఆజీంఖాన్, బండారి ప్రసాద్, పర్శవేన మోహన్‌యాదవ్, మంథని సత్యం, పేరవేన లింగయ్యయాదవ్, ఆర్ల నాగరాజు, జమీల్‌అహ్మద్, ఆరెల్లి కిరణ్‌గౌడ్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో పూజలు చేసిన చైర్‌పర్సన్

మంథని పెంజరుకట్ట హనుమాన్ దేవాలయంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్‌పర్సన్ వార్డులో ఉన్న ఈ హనుమాన్ దేవాలయానికి వెళ్లి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ పనకంటి రోహిణి చంద్రశేఖర్ మున్సిపల్ చైర్‌పర్సన్ రమ సురేష్‌రెడ్డి, వైస్‌చైర్మన్ సీపతి బానయ్యలను సన్మానించారు.



## మంథని మున్సిపల్ చైర్‌పర్సన్‌ను సన్మానించిన ఎంపిపి



మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన పెండ్రు రమ సురేష్‌రెడ్డి వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సీపతి బానయ్యను సోమవారం మున్సిపల్ కార్యలయం వద్ద ఎంపిపి కొండ శంకర్ సన్మానించారు. నూతనంగా ఎన్నికైన వీరిని సన్మానిస్తూ మంత్రి శ్రీధర్‌బాబు అండదండలతో మంథని మున్సిపాలిటిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## మంథని మున్సిపాలిటికి మంచిరోజులు వచ్చాయి

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్

మంథని - ప్రభాతవార్త

గత నాలుగుసంవత్సరాల నుండి మంథని మున్సిపాలిటిలో ఏలాంటి అబివృది పనులు జరుగకుండా అవినీతి అక్రమాలకు నిలయంగా మారాయని అలాంటి చీకటిపాలనకు తెరదించి మంత్రి శ్రీధర్‌బాబు సహాకారంతో మంచిరోజులు వచ్చాయని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అన్నారు. సోమవారం మంత్రి శ్రీధర్‌బాబు నివాసంలో దివంగత మహానాయకుడు దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటానికి నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి,వైస్ చైర్మన్ సీపతి బానయ్యలతో కలసి ఆయన పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలు మంథని మున్సిపాలిటిలో మాజీ చైర్మన్ పుట్ట శైలజ కక్షపూరిత రాజకీయాలు చేశారని అదేవిధంగా అనేక అవినీతి అక్రమాలకు మున్సిపాలిటిని కేరాఫ్‌గా మార్చారని ఆయన అన్నారు. నాలుగు సంవత్సరాల చీకటిపాలనకు నేటితో తెరదించటం జరిగిందని మంథని మున్సిపాలిటిపైన నేటినుండి కాంగ్రెస్ జెండా ఎగురుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఏవిదంగా ప్రజాపాలన ద్వార సుపరిపాలన అందిస్తుందో అదేవిధంగా మంత్రి శ్రీధర్‌బాబు సహాకారంతో మంథని మున్సిపాలిటిలోని ప్రజలకు సుపరిపాలన కాంగ్రెస్ పార్టీ ద్వార అందించటం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మంథని మున్సిపాలిటికి అభివృద్ధి పరంగా కోట్లాది రూపాయలను మంత్రి శ్రీధర్‌బాబు తీసుకరానున్నాడని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మంథని పట్టణం అభివృద్ధి పథంలో దూసుకెళ్లబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరంభట్ల సంతోషిని, బండారి ప్రసాద్, పర్శవేన మోహన్‌యాదవ్‌తో పాటు సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రాల ఏర్పాటు




ముత్తారం, ప్రభాతవార్త

ముత్తారం మండలం పారుపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్‌లో గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు ఇనుముల ప్రదీప్ సొంత ఖర్చులతో వేర్వేరుగా చలి వేంద్రాలను ఏర్పాటు చేశారు. పాఠశాలలో చదువుతున్న చిన్నారులు వేసవి దృష్ట్యా చల్లని నీళ్లను అందించేందుకు రెండు రంజాన్‌లను ఏర్పాటు చేశారు. చలివేంద్రాలను ఏర్పాటు చేసిన ప్రదీప్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అంజయ్య, అంగన్‌వాడీ టీచర్ తిరుపతమ్మ, ఇనుముల సాగర్, సంగె సంజీవ్, తగరపు వేణు ప్రసాద్, గోష్కె నవీన్, మేకల కుమార్ తదితరులున్నారు.

## మద్యం దుకాణాల్లో తనిఖీలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలోని రెండు మద్యం దుకాణాలను ఎక్సైజ్ ఎస్ఐ రవి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రోజూ వారి స్టాక్ వివరాలను తమకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని, మద్యం దుకాణదారులకు సూచించారు. ప్రతి రోజూ సమయ పాలన పాటిస్తూ మద్యం దుకాణాలను నడిపించాలని అన్నారు. ఆయన వెంట ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలను నడిపిస్తున్నారని, స్థానికులు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. మామూళ్లకు అలవాటు పడ్డ ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు తెలిపారు.



## శ్రీసీతారామచంద్రస్వామివారికి ఝాన్సీరాజేందర్ ప్రత్యేకపూజలు

పాలకుర్తి, మార్చి18 ప్రభాతవార్త : పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి సోమవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోయే శ్రీరామ నవమి సందర్భంగా రాములవారి కళ్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా జరగాలని తెలిపారు. ఆలయంలోని గ్రామస్తులతో కళ్యాణ మహోత్సవాల ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మండలపార్టీ ముఖ్యనాయకులు, గ్రామపార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ యూత్ అధ్యక్షుడిగా సభవాట్ రాజు

తరిగొప్పుల, మార్చి18 ప్రభాతవార్త :

మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అర్జుల అరుణ్‌రెడ్డి సమక్షంలో జాలుభాయి తండా గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేశారు. యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడిగా సభవత్ రాజు, ఉపాధ్యక్షుడుగా భూక్య రమేష్, జనరల్‌సెక్రటరీగా నునావత్ దేవదాస్, సెక్రటరీగా సభావత్‌రవి, సభవత్ సంపత్‌లను సోమవారం ఎన్నుకున్నారు. ఈసందర్భంగా గ్రామ అధ్యక్షుడు మాట్లాడుతూ తమ ఎన్నికలకు సహకరించి సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పి.ఇంద్రారెడ్డి, మంద చంద్రయ్య, దామర లూకా, అంకం సత్తయ్య, సభావత్ రమేష్, పాల్గొన్నారు.

## కుమ్మరి శాలివాహనులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



చందుర్తి, ప్రభాతవార్త:

కుమ్మరి శాలివాహనులకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని చందుర్తి మండల శాలివాహన సంఘం ఉపాధ్యక్షులు వట్టిమల్ల రవి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, కుమ్మరి శాలివాహనులను విస్మరించడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం శాలివాహనులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు.

# బిజెపి,బిఆర్ఎస్ రెండు ఒక్కటే



**రైతు పంటలకు మద్దతు ధరతో చట్టబద్ధత కల్పించాలి**
**దేశ రాజధానిలో మద్దతు ధరకై రైతుల ఉద్యమం**
**మోడీ ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం చేసి,అమ్మకానికి పెట్టారు**
**ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏవి..?**
**నిరుపేదల అకౌంట్లలో రూ.15 లక్షలు ఏవి..?**
**ధరల పెరుగుదలకు మోడీ పాలన కారణం**
**కాళేశ్వరం అవినీతికి కెసిఆర్‌కు ఆస్కారం ఇచ్చింది మోడీయే**
**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

బిజెపి,బిఆర్ఎస్ రెండు ఒక్కటేనని,గత 10 సంవత్సరాలుగా ప్రధానిమోడీ సహకారం తోనే కెసిఆర్ తెలంగాణను దోచుకున్నాడని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,ప్రభుత్వ విప్,డిసిసి అధ్యక్షుడు,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ జగిత్యాలలో మోడీ ప్రసంగం దేశ భవిష్యత్ ప్రణాళిక వివరించాల్సి ఉండగా,నిస్తేజంగా ఉందని,నిర్మాణాత్మకంగా ఉంటుందని భావిస్తే స్పష్టత లోపించింది.ప్రధాని బాధ్యత రాహిత్యం మాట్లాడారని విమర్శించారు.దశాబ్ద కాలంగా మోడీ పాలన సాగించారు.ప్రధాన ఉత్పత్తి రంగం వ్యవసాయ రంగంపై మోడీ వ్యాఖ్యలు విస్తుగొలిపాయన్నారు.రైతుల అభివృద్ధి మాట దేవుడెరుగు వ్యవసాయానికి పెట్టుబడి రెండితలు పెరిగింది.కాంగ్రెస్ పాలనలో వరిధాన్యం మద్దతు ధర 450 నుండి 1300లకు సుమారు 200 శాతం పెంచినామని గుర్తు చేశారు.మోడీ పాలనలో వరిధాన్యం మద్దతు ధర 1300 నుండి 2300 కనీసం రెట్టింపు కూడా చేయలేదని అన్నారు.మోడీ మైతులను,మహిళలకు,యువతను విస్మరించారన్నారు.పసుపు బోర్డు ఏర్పాటు కోసం 2023 అక్టోబర్‌లో జీవో వెలువడింది.ఎక్కడ ఏర్పాటు చేస్తారు.సభ్యులను నియమించాలా వద్దా చెప్పాల్సిన బాధ్యత ఉందా లేదా అని ప్రశ్నించారు.నిజామాబాద్‌లో పసుపు సాగు 2019లో 50 వేల ఎకరాల నుండి నేడు 19 వేల ఎకరాలకు తగ్గింది.పసుపు సాగుతో గిట్టుబాటు కాక రైతులు సాగు చేయడం తగ్గించుకుంటున్నారన్నారు.నిజంగా రైతులను ఆదుకోవాలంటే పసుపు క్వింటాలుకు మద్దతు ధర రూ.15 వేలు ఇస్తామని ప్రకటించాలన్నారు.2019లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు.ఐదేళ్ళ గడిచాయి.పసుపు బోర్డు ఏర్పాటు ఒక్క అడుగు ముందుకు పడలేదు.షుగర్‌ఫ్యాక్టరీ గురించి మోడీ మాట్లాడటం ఆశ్చర్యం కల్గిస్తుంది నిన్నటి వరకు అధికారంలో ఎవరు ఉన్నారు.ఖాయిల పడిన పరిశ్రమలు తెరిచే అవకాశం కేంద్ర ప్రభుత్వానికి అవకాశం ఉంది.2001-02 లో షుగర ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ జరిగింది.అప్పుడు అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం,బిజెపి మిత్రపక్షంగా ఉన్నది నిజం కాదా అని నిలదీశారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు రుణం ఇచ్చింది పవర్ ప్రాజెక్టు కార్పొరేషన్ కాదా ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని కాదా గత ఏడాది ఆగస్టు 23లో లిక్కర్ కేసులో ఆధారాలు లభించగా ఇన్ని రోజులు ఎందుకు ఆగినట్లు,గతంలో ఉన్న ఆధారాలతో మాత్రమే నేడు కవితను అరెస్టు చేశారు.ఇంతకాలం కవితను ఎందుకు అరెస్టు చేయలేదన్నారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఫలితాలు దేశంలో కూడా పునరావృతం అవుతాయి.తెలంగాణలో బిజెపి అకౌంట్ కూడా ఓపెన్ కాదు అని జోస్యం చెప్పారు.ఢిల్లీకి డబ్బులు చేర వేస్తున్నమంటే మీది అంత సమర్థ ప్రభుత్వమా జాతీయ పార్టీకి అధినాయకత్వం ఢిల్లీలో ఉన్నప్పుడు అక్కడికి వెళ్లడం సాధారణమే కదా బిజెపి సమావేశాలు ఎక్కడ అవుతున్నాయి.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గిరానాగభూషణం,బండ శంకర్,గాజుల రాజేందర్,కల్లపల్లి దుర్గయ్య,పుప్పాల అశోక్,తాటిపర్తి దేవేందర్‌రెడ్డి,రాధాకిషన్, చాంద్‌పాషా,మైపాల్,మధు,కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

షీ టీమ్ ఎఎస్పై ప్రమీల

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యమని షీ టీమ్ ఎఎస్సై ప్రమీల అన్నారు. సోమవారం గంభీరావుపేట మండలం కొత్తపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళల రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన కాని, మరే విధమైన వేధింపుల వలన ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే నిర్భయంగా షీ టీమ్స్‌ని సంప్రదించవచ్చునని తెలిపారు. జిల్లాలో విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడకుండా , ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేసినట్లయితే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురైన, మహిళలు పనిచేసే ప్రదేశాల వద్ద వేధింపులు, బాలికలపై ఎవ్వరైన లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే షీ టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు మహించాలని సూచించారు. వాటిలో ఫోటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ఏదైన సంఘటన జరిగిన వక్షంలో నేరుగా 87126566425, లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరామారావు, షీ టీమ్ కానిస్టేబుల్ ప్రియాంక, రమాదేవి, శ్రీధర్‌లతో పాటు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన సూడా చైర్మన్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

రాష్ట్ర సుడా చైర్మన్‌గా నియమితులైన నరేందర్‌రెడ్డి సోమవారం కరీంనగర్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలువగా,ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,కౌన్సిలర్లు,సర్పంచులు తదితరులున్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి ఎంపీటీసీరాజీనామా

గంభీరావుపేట, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీకి గంభీరావుపేట మండలం నాగంపేట ఎంపీటీసీ సభ్యులు మెర్గు నాగభూషణం సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా లేఖను జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్యకు అందచేసినట్లు తెలిపారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పని చేస్తుండి, వ్యక్తిగత కారణాల వలన పార్టీలో కొనసాగలేకుండా ఉండి, బీఆర్ఎస్ పార్టీకి క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

## ఘనంగా కళాశాల విద్కోలు వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం విద్కోలు వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో స్థిరపడాలంటే ఎన్ని అడ్డంకులు ఎదురైన వాటిని ఎదుర్కొని చేరుకోవాల్సిన గమ్యాన్ని చేరుకోవాలన్నారు. కష్టాలు కష్టంగా ఉన్న ఆ కష్టానికి ఫలితం వచ్చినప్పుడు ఆ ఫలితం ఎంతో మధురంగా సంతోషంగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో మంచి స్థానానికి ఎదిగి మంచి కీర్తి ప్రతిష్టలతో తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. కళాశాలకు ఉన్న అనుబంధాన్ని ఎల్లప్పుడూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులు నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, సీనియర్ అధ్యాపకురాలు శ్రీవల్లి, అధ్యాపక బృందం ధర్మపురి, అంజనేయులు, శ్రావణ్‌కుమార్, ఆదివిష్ణు, బిక్షమయ్య, కృష్ణప్రసాద్, శిరీష, శైలజ, రజిత, శ్రావణి, శ్రీనివాస్, మనోహర్‌లతో పాటు కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి నాలుగు స్టడీ ప్రాజెక్టుల ఎంపిక

గంభీరావుపేట, ప్రభాతవార్త:

కమీషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారు ప్రతిష్టాత్మకంగా ప్రతి ఏటా నిర్వహించే జిజ్ఞాస-స్టూడెంట్స్ స్టడీ ప్రాజెక్టుకులో భాగంగా గంభీరావుపేట డిగ్రీ కళాశాల నుండి తెలుగు, ఇంగ్లీష్, వృక్ష, రసాయన శాస్త్ర విభాగాల నుండి రాష్ట్రస్థాయికి నాలుగు స్టడీ ప్రాజెక్టులు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సోమవారం హర్షం వ్యక్తంచేశారు. విద్యార్థులలో దాగి ఉన్న పరిశోధన జ్ఞానాన్ని వెలికి తీసేందుకు నిర్వహించే కార్యక్రమమని తెలిపారు. పరిశోధనలో పాలుపంచుకుంటున్న విద్యార్థులు మరియు పర్యవేక్షకులైన తెలుగు విభాగం నుండి పిట్ల దాసు, వృక్షశాస్త్ర విభాగం నుండి శ్రీవల్లి, ఆంగ్ల విభాగం అంజనేయులు, రసాయన విభాగం నుండి ఎంపికయిన వాణిలను ఈ సందర్భంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రదర్శించడానికి సంసిద్ధులుగా ఉండాలని కోరారు.

## మొదటి రోజు పది పరీక్ష ప్రశాంతం

**521 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలంలో సోమవారం జరిగిన మొదటి రోజు పదవ తరగతి పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మండల వ్యాప్తంగా మూడు పరీక్షా కేంద్రాలకు గాను 521 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు చీఫ్ సూపరిండెంట్ చంటి గంగారాం తెలిపారు. మొదటి రోజు పరీక్షకు గైర్హజరు కాకుండా, మొత్తం మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు తెలిపారు. విద్యార్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు హాజరయి పరీక్షను ప్రశాంతంగా రాసినట్లు పేర్కొన్నారు.



## సామాజిక దృక్పదంఅలవర్చుకోవాలి

త్రిపురారం,18మార్చి,ప్రభాతవార్త:

విద్యార్థులు విద్యార్థి దశనుండే సామాజిక స్పృహతో కూడిన అంశాలను నేర్చుకుని సామాజిక దృక్పదం అలవర్చుకోవాలని ధర్మఫౌండేషన్ సభ్యులు మద్దెల నవీన్ అన్నారు.సోమవారం మండలంలోని బెజ్జికల్, కొణతాలపల్లి ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిద్ధాంతి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పటిష్టత కొరకు తమ ఫౌండేషన్ పని చేస్తుందని ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని,మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొణతాలపల్లి తాజా మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ వెంకటరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథ, జబ్బర్, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు నర్సింగ్,స్వాతి,సైదులు,శీనయ్య,తదితరులు ఉన్నారు.

## పది పరీక్షలు ప్రారంభం

త్రిపురారం,18మార్చి,ప్రభాతవార్త:

పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభం అయ్యాయి.ఈ నెల 18నుండి ఏప్రిల్ 2 వరకు నిర్వహించే పదవ తరగతి వార్షిక పరీక్షలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కంప సాగర్ ఆదర్శ పాఠశాల పరీక్షా కేంద్రాలలో మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు చెందిన 395 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు చీఫ్ సూపరిండెంట్లు గణేష్,సత్యనారాయణ రెడ్డిలు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అసౌకర్యం లేకుండా విద్యార్థులందరూ పరీక్షలు రాసినట్లు వారు తెలిపారు. సెక్టోరియల్ అధికారి వంగూరి వీరయ్య పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు.సిసి కెమెరాల పర్యవేక్షణలో సెల్‌ఫోన్ నిషేధిత ప్రాంతాలుగా ఉన్న పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా పరీక్ష నిర్వహించినట్లు వెల్లడించారు.

## చేతివృత్తుల అభివృద్ధికి పిఎంవిశ్వకర్మ

మిర్యాలగూడ, మార్చి 18 ప్రభాతవార్త

ప్రధానమంత్రిమోడీ విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతివృత్తిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని బిజెపైఎం మండల కార్యదర్శులు జంగిలి రవికుమార్‌యాదవ్, చౌగాని వెంకన్న, ఉపాధ్యక్షులు అశోక్‌కుమార్‌లు అన్నారు. విశ్వకర్మ యోజన పథకం మొదటి విడత లబ్ధిదారుల వారం రోజుల టైలరింగ్ శిక్షను సోమవారం వారు మిర్యాలగూడలో ప్రారంభించారు. అన దని, అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పదవ తరగతి వార్షిక పరీక్షలు సజావుగా, మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. జిల్లాలో 10వ తరగతి పరీక్షలు సోమవారం రోజున ప్రారంభమైనందున జగిత్యాల పట్టణంలోని పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న గోవింద్‌పల్లి వద్ద గౌతమి స్కూల్ ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ పాత బస్టాండ్ వద్ద గల ప్రభుత్వ హైస్కూల్ (ఓల్డ్)లను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి ఉన్నారు.

## పకడ్బందీగా 10వ తరగతి పరీక్షల నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- 10వ తరగతి తెలుగు పరీక్షకు 7716 మంది హాజరు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో పకడ్బందీగా 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం రంగంపల్లిలో సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 45 పరీక్ష కేంద్రాలలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి తెలుగు పరీక్షలో 7725 విద్యార్థులకు గాను 7716 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.9శాతం హాజరు నమోదు అయిందని తెలిపారు. 3 ఫ్లయింగ్ సా క్వాడ్ బృందాలు, 17 పరీక్ష కేంద్రాలు, డిఈవో 5 పరీక్ష కేంద్రాలను సందర్శించారని, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి

**- 24 గంటలు అందుబాటులో కంట్రోల్ రూమ్**

**- 1950, 18004254731 టోల్ ఫ్రీ నంబర్లకు సమాచారం ఇవ్వండి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా డబ్బు, మద్యం తరలించినా, పంపిణీ చేసినా, కోడ్ ఉల్లంఘన జరిగినా ప్రజలు నిర్భయంగా కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కరీంనగర్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కంట్రోల్ రూమ్‌లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపట్టామని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగితే 1950, 1800424731 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వవచ్చని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టే అంశంపై ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో అధికారులు చేరుకొని విచారణ జరుపుతారని తెలిపారు. ఓటర్ కార్డు రాకున్నా, ఓటు హక్కు ఉన్నదా లేదా తెలుసుకోవడంతో పాటు పలు అనుమానాలను నివృత్తి కోసం ఆయా నెంబర్లకు ఫోన్ చేయవచ్చని పేర్కొన్నారు. దీంతోపాటు సి విజల్ యాప్‌ను ఫోన్‌లో డౌన్లోడ్ చేసుకుని అందులో ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు. ఎక్కడైనా డబ్బులు, మద్యం పంచిన, అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఆందోళనలు నిర్వహించిన సి విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. దీంతోపాటు ప్రచారము సభలు, సమావేశాలు, ర్యాలీలు జరుపుకునేందుకు, బ్యానర్లు, పోస్టర్లు, మైక్‌లు, సౌండ్ బాక్స్‌ల ఏర్పాటు కోసం సువిధ కింద



ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు లేని వారు కొత్తగా నమోదు చేసుకునేందుకు ఏప్రిల్ 15 వరకు అనుమతి ఉన్నదని చెప్పారు. 18 ఏళ్లు దాటిన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్‌ను జిల్లాలో పక్కాగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులంతా బాధ్యతగా పనిచేయాలని, దీంతో పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, సిపిఓ కొమురయ్య, ఆర్డీవో కే.మహేశ్వర్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, నాగార్జునతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పదోవ తరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**- వేములవాడ పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**

**వేములవాడ, ప్రభాతవార్త:** జిల్లాలో 10వ తరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పి.గౌతమీలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించామని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొదటి రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినటుల జిల్లా విద్యా శాఖ అధికారి ఎ.రమేష్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలో 35 పరీక్ష కేంద్రంలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి తెలుగు పరీక్షలో 6475 విద్యార్థులకు గాను 6469 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.9శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. రెగ్యూలర్ విద్యార్థులు 6472కు గాను 6467 మంది, ప్రైవేట్ విద్యార్థులు 3కు గాను 2 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, డిఈఓ పరీక్ష కేంద్రాలను సందర్శించారని, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, అర్బన్ తహశీల్దార్ మహేష్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# జనశక్తి నక్సలైట్ల పేరితో బెదిరిస్తే కఠిన చర్యలు

**- పార్టీ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్**

**- నక్సలైట్ పేరితో బెదిరిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలి**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** జనశక్తి నక్సలైట్ల పేరిట ఎవరైనా ప్రజలను బెదిరించి,డబ్బులు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. పార్టీ పేరు చెప్పి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, డబ్బులు వసూళ్లకు పాల్పడిన పోకల సాయి అనే వ్యక్తిని కోనరావుపేట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించగా, వాటి వివరాలను ఎస్పీ విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ నిషేదిత విప్లవ సంస్థ అయిన జనశక్తి అరుణోదయ సంస్థలలో పని చేస్తున్నానని నమ్మబలికి, ప్రజలను బెదిరింపులకు పాల్పడుతున్న సిరిసిల్ల పట్టణం సాయినగర్‌కు చెందిన పోకల సాయిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. జనశక్తి పార్టీలో ఈ ప్రాంతంలో పూర్తిగా తుడిచిపెట్టుకపోయిందనీ, ప్రజలు విప్లవ పార్టీల నమ్మకం లేదన్నారు. ఎవరైనా ప్రజలను భయపెట్టాలనీ చూసి, బెదిరించిన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట విరుద్ధంగా ఎవరూ వ్యవహరించిన ఉపేక్షించేది లేదని, చట్టపరిధిలోనే అందరూ ఉండాలన్నారు. లేని పక్షంలో కేసుల పాలై బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దనీ ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు.

## రైతుల పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకుంటున్నాం



**మల్యాల, ప్రభాత వార్త:** మండలంలో వరద కాలువ ఆధారం చేసుకుని పంటలు వేసిన రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, వరి పొలాలు నిండిపోకుండా వరద కాలువ లోకి నీటిని వదిలేందుకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్, మిలిటరీ శ్రీనివాస్ తెలిపారు. మండలంలో పొట్ట దశకు వచ్చిన వరి పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉందని, సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో పంటలను రక్షించడానికి నీటిని విడుదలకు అధికారులతో మాట్లాడి సోమవారం మధ్యాహ్నం గేట్లను తెరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు నీటి విడుదల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - పదో తరగతి పరీక్ష కేంద్రాల తనిఖీ**



**కరీంనగర్, ప్రభాతవార్త:** పదో తరగతి పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో మొదటి రోజు కరీంనగర్ పట్టణంలోని జ్యోతి నగర్‌లో ఉన్న సెయింట్ ఆల్ఫోన్స్ పాఠశాల, మంకమ్మతోటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(ధన్గర్ వాడి)లో పదో తరగతి పరీక్ష కంపద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో మొత్తం ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు, మొదటి రోజు ఎంత మంది హాజరయ్యారు, కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై చీఫ్ సూపరిండెంట్లను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు ఎలాంటి తప్పుదాలకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రశ్న పత్రాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెయింట్ ఆల్ఫన్స్ పాఠశాలలో దివ్యాంగులు పరీక్ష రాస్తున్న గదిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వారు పరీక్ష రాసే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంత మంది రాస్తున్నారని తెలు సుకున్నారు. ఆయా చోట్ల ఫ్లయింగ్ స్కాడ్ అధికారులు వేణు కుమార్, బీ.ర మేశ్‌బాబు, చీఫ్ సూపరిండెట్లు మోహన్ రెడ్డి, ప్రమోద, డివో లక్ష్మణరావు పాల్గొన్నారు.